THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

# గోలకొండ పత్రిక

Estd. 1926 | 100163 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 292 ** హైద్రాబాద్, సోమవారం, 8-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

8/11/65

గోలకొండ పత్రిక చందారేట్లు

| | |
|---|---|
| సంవత్సరానికి | రు. 27-00 |
| అర్ధ సంవత్సరానికి | 14-00 |
| మూడు నెలలకు | 7-00 |
| విడిగానీ | 7 పైసలు |
| ఆదివారం సంచిక | 10 పైసలు |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

## జైపూర్‌లో కాంగ్రెస్ మహాసభలు

న్యూఢిల్లీ, నవంబరు 7

భారత జాతీయకాంగ్రెస్ వార్షికసభలు జైపూర్‌లో జనవరి 18 నుండి 21 వరకు నాలుగురోజులు జరుపుటకు కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

ఈ మహాసభలు చాలా ముక్తసరిగా తక్కువఖర్చుతో జరుపాలని ఈ సభలను కాంగ్రెస్ సభ్యులకు మాత్రమే పరిమితం చేయాలనికూడా నిర్ణయించబడింది.

# పోరాటవిరమణ తర్వాత పాకిస్తాన్ ఆక్రమించిన స్థావరాలు

## తిరిగి స్వాధీనం చేసుకునేహక్కుభారత్‌కుకలదనిప్రధాని

## పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 7

కాల్పుల విరమణ తరువాత పాకిస్తాన్ ఆక్రమించుకున్న భారతీయ స్థావరాలను పునరాక్రమించు కొనడానికయి పాక్ దళాలను వెనక్కి తరిమికొట్టే హక్కు మనకుఉందని నేడు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఉద్ఘాటించారు. కాల్పుల విరమణ ఉల్లంఘిస్తున్న పాకిస్తాన్‌ను ఇంకేమాత్రం సహించేది లేదని శ్రీ శాస్త్రి నేడు జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో స్పష్టపరచారు.

భారత - పాకిస్తాన్ సరిహద్దులలో ప్రస్తుతం నెలకొనిఉన్న పరిస్థితిని ప్రధానమంత్రి కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశంలో సవివరముగా చెప్పారు.

కార్యవర్గ సమావేశం ముగిసినతరువాత ప్రధాని విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెసుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ టి. మూనెస్ ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగం వివరాలను వెల్లడించారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ భారతదేశాన్ని సందర్శించి నప్పుడు కూడా భారత ప్రభుత్వము కాల్పుల విరమణను ఎట్టి మినహాయింపులు లేకుండా అంగీకరించినదనీ, కాని పాకిస్తాన్ మాత్రం యెంతగానో సంకోచించి ఆ విరమణను ఒప్పుకుందని, అతరువాత కూడా ఉల్లంఘిస్తూనే ఉందని ప్రధాని తెలిపారట.

హజీపీర్ కనుమ, తిత్వాల్ ఇలాకా కాశ్మీర్‌లోని ఇతర ప్రాంతాలనుండా పాక్ దుండగులు మళ్ళీ అక్రమముగా చొచ్చుకొని రాకుండా హామీ ఉంటే అలాంటి భద్రతా వాతావరణాన్ని కల్పిస్తేతప్ప శాంతినెలకొనదని ప్రధాన మంత్రి స్పష్టంగా చెప్పినట్టు శ్రీ మూనెస్ వెల్లడించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రసంగం

గంగానగర్, బికనీర్ ప్రాంతాల్లో ప్రస్తుతం పాక్ దుండగులు ఎవరులేరని అంతకు పూర్వం జరిగిన పాక్ దళాల దాడులను భారత దళాలు, రాజస్థాన్ సరిహద్దుపోలీసులు వెనక్కి తిప్పికొట్టాయని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా తమ ప్రసంగంలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

దేశంలో ఆర్థిక పరిస్థితి

దేశంలోని ఆర్థిక పరిస్థితిని గురించి మాట్లాడుతూ ప్రధానమంత్రి దేశంలోని రైతుల ఉత్సాహాన్ని ప్రశంసించారు. అయితే రైతులు వేళకు విత్తనాలు, నీటిపంపులు, విద్యుచ్ఛక్తి సరఫరా, ఎరువులు అందడం లేదని ఫిర్యాదులు చేస్తున్నారని, వారికి ముఖ్యమంత్రులు తగినసహాయం అందజేయాలని సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రులను శ్రీ శాస్త్రి కోరారు.

దేశంలో పరిశ్రమోత్పత్తి ఆహారధాన్యాలు కృషిజరగవలసిన అవసరముందని, దర్శి ఉథాంట్ భారతదేశాన్ని సందర్శించి నప్పుడు కూడా భారత ప్రభుత్వము కాల్పుల విరమణను ఎట్టి మినహాయింపులు లేకుండా అంగీకరించినదనీ, కాని పాకిస్తాన్ మాత్రం యెంతగానో సంకోచించి ఆ విరమణను ఒప్పుకుందని, అతరువాత కూడా ఉల్లంఘిస్తూనే ఉందని ప్రధాని తెలిపారట.

## ఇండొనీసియా విధానాల మార్పుకు అమెరికా కుట్ర

### భారతీయ క్రిస్టియన్ కాంగ్రెసుకు ప్లాటినంవోత్సవం

దీనిని జాతీయ కాంగ్రెసు అనుబంధ సంస్థగా చేయటం కష్టంకాదని శ్రీ తిమ్మారెడ్డి భావన

హైదరాబాద్, నవంబరు 7

ప్రజలలో దేశభక్తిని ప్రబోధించేయకపోతే, దేశానికి ప్రమాదం వాటిల్లుతుందని, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి అన్నారు.

భారతీయ క్రిస్టియన్‌ల జాతీయ కాంగ్రెసు సంస్థకు ప్లాటినంవోత్సవం చేస్తూ, శ్రీ తిమ్మారెడ్డి మనమంతా ఎక్కడనున్నా [illegible] ప్రజలలో [illegible] దేశభక్తి [illegible] అన్నారు.

మతాన్ని రాజకీయ ప్రచారానికి వినియోగించ కూడదన్నారు. విదేశీ సహాయం, రాజకీయ, మత విషయక సరఫరాలు లేకుండా వస్తే స్వీకరిస్తామని కాని, మత పరిభాషలోనో, రాజకీయ పరిభాషలోనో ఇచ్చే సహాయం ప్రమాదకరమని శ్రీ తిమ్మారెడ్డి వివరించారు.

తమ సంస్థను జాతీయ కాంగ్రెసుకు అనుబంధించమని క్రిస్టియన్ కాంగ్రెసు వాయకులు చేసిన సూచనను, పార్టీ పెద్దలకు నివేదిస్తానని అన్నారు. అనుబంధ సంస్థగా దీనిని గుర్తించుటకు అంత ఇబ్బంది ఉండదన్న అభిప్రాయాన్ని వీరు వెల్లడించారు.

శ్రీ యర్రోజు సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు విక్టర్ జాన్‌సుఖాన్ అతిథులను ఆహ్వానించారు.

### ఇండొనీషియాపౌరునికి అమెరికా లంచమిచ్చినట్లు సుకర్నో వెల్లడి

జకార్తా, నవంబరు 7

ఇండొనీషియా "స్వేచ్ఛా ప్రపంచ" కూటాలను అభివృద్ధి చేయుటకు, అమెరికా రాయబారి హోవర్డు కోన్సు ఒక ఇండొనీషియా పౌరునకు లంచమిచ్చాడని అధ్యక్షులు సుకర్నో ప్రకటించారు. లంచము తీసుకొన్న వ్యక్తి పేరును మాత్రం వీరు వెల్లడించలేదు.

ఇండొనీషియాలో అక్టోబర్ 1న జరిగిన కమ్యూనిస్టు అనుకూల తిరుగుబాటు విచ్ఛిన్న మయినందుకు ఈ రాయబారి తమ సంతోషాన్ని తోటిరాయబారుల సమక్షంలో వ్యక్తపరిచినట్లు కూడా సుకర్నో వెల్లడించారు.

ఈ విషయాలను అధ్యక్షులు సుకర్నో మంత్రిమండలి సమావేశములో చెప్పారు. చేపు రికార్డుచేసిన ఈ ఉపన్యాసాన్ని జకార్తా రేడియో ప్రసారం చేసింది.

అమెరికా రాయబారి కోన్సు ఇచ్చిన లంచం 150 మిలియన్ రూపాయలని (అధికార మారకం రేటు ప్రకారం ఈ సొమ్ముతోనే 12 లక్షల పౌనులుంటుంది) అని సుకర్నో వెల్లడించారు. ఈ సొమ్ముకు సంబంధించిన రసీదు తమకు లభించినట్లు కూడా అధ్యక్షులు చెప్పారు.

ఇండొనీషియా అతివాది అయినందుకు అమెరికా చింతిస్తున్నదనీ, పైవానుండి ఇండొనీషియాను పేరు పెరచి, ఒంటరిగా ఉన్న పైవాను వాళనం చేయచూస్తున్నదనీ సుకర్నో అన్నారు.

ఇండొనీషియా విప్లవ విజయానికి ప్రతిబంధకాలు కల్పించే యే రాజకీయ సంస్థనయినా నిషేధిస్తానని కూడా సుకర్నో మంత్రిమండలి సమావేశంలో ప్రకటించారు.

మితవాద, మతవాదవర్గాలు కోరుతున్నట్లు కమ్యూనిస్టుపార్టీనే కాదు, దేశములో ఇలాగే అలజడి కలిగిస్తూ, సెప్టెంబరు 30 తిరుగుబాటుకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనుటకు చేసే ప్రయత్నానికి విఘాతం కలిగించేట్లయితే ఈ పార్టీలనుకూడా నిషేధిస్తానని సుకర్నో హెచ్చరించారు.

అధ్యక్షునికి బహిరంగంగా విధేయతను ప్రకటిస్తూ కొందరు చాటుమాటున అశాంతిని రగుల్కొల్పుతుండటం విచారకరమని, ఇది పంచశీల సిద్ధాంతానికి వ్యతిరేకం గనుక ఆపాలని సుకర్నో విజ్ఞప్తి చేశారు.

## ట్రాంబే ఎరువులకర్మాగార ప్రారంభోత్సవం

### దాని సాలుసరి ఉత్పత్తిపదమూడు లక్షలటన్నుల అధికపంటకు సాయపడుతుందని అంచనా

బొంబాయి, నవంబరు 7

బొంబాయికి 15 మైళ్ళ దూరములోని ట్రాంబేలో పెట్రోలియం-రసాయనాలమంత్రి హుమాయూన్ కబీర్ ప్రభుత్వరంగంలో నిర్మించబడిన ఎరువుల కర్మాగారానికి ప్రారంభోత్సవము జరిపారు.

భారతదేశం ఆహార స్వయంసమృద్ధి సాధనకుచేస్తున్నకృషికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ప్రారంభోత్సవ సమయంలో లాంఛనప్రాయంగా హుమాయూన్ కబీర్, ఒకయూరియాసంచినీ, మరొక నైట్రోఫాస్ఫేట్ సంచినీ కేంద్రవ్యవసాయశాఖ ఉపమంత్రికి లాంఛనప్రాయంగా అందించారు.

ప్రారంభోత్సవానికి హాజరయిన ప్రముఖులలో అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ డైరెక్టరు డాక్టర్ జాన్ లూయీ థెర్టిరైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాసంస్థ చైర్మన్ శ్రీ సతీశ్ చంద్రా వున్నారు.

ఈకర్మాగారం సాలుకు 4,29,000 టన్నుల వర్తక ఎరువులను ఉత్పత్తి చేస్తుంది; మనదేశంలో తయారవుఎరువులను తయారు చేసే కర్మాగారాలలో కెల్లా ఇది పెద్దది.

ఈకర్మాగారం ఒక్కసంవత్సరంలో ఉత్పత్తి చేసే ఎరువు వాడకము వల్ల 18,60,000 టన్నుల అధిక పంటను పండించే వీలున్నది.

ఈకర్మాగారంలో అక్టోబరు 15వ తేదీనుండి యూరియాతయారవుతున్నదని నిన్నటి నుండి సరిపడు ఎరువు తయారవుతుందని ఈకర్మాగారము అనుకొన్నదానికన్న మూడువారాలు ముందుగానే పని ప్రారంభించినదనీ కేంద్రమంత్రి హుమాయూన్ కబీర్ అన్నారు.

### చైనాపై రష్యాపత్రిక విమర్శ

ఆఫ్రికా-ఆసియాదేశాల మహాసభలో పాల్గొన నిరాకరించినందుకు

మాస్కో, నవంబరు 7

అల్జీర్సులో జరుగవలసిన ఆసియా-ఆఫ్రికా దేశాల మహాసభలో పాల్గొన నిరాకరించి, చైనా ఆఫ్రికా-ఆసియా దేశాల ఐక్యతను విచ్ఛిన్నము చేసిందని రష్యా పత్రిక ఒకటి తీవ్రముగా విమర్శించింది

"జారు బెజారిం" అన్న పత్రిక ఈ విమర్శ వాక్యాన్ని ప్రచురించింది. ఆసియా-ఆఫ్రికా దేశాల సౌహార్దాన్ని ఐక్యతను విచ్ఛిన్నము చేయుటకు జరిగే ప్రయత్నాలను, ప్రజలు అధిగమించగలదన్న ఆశాభావాన్ని యీ వ్యాసము వ్యక్తపరచింది.

## అఖిలభారత సహకార వారోత్సవ ప్రారంభం

### ఉద్యమ ప్రాప్తికి పలువురు ప్రముఖుల సూచనలు

హైదరాబాదు, నవం 7

రేపటినుండి అమలులోనికి వచ్చిన కర్మాత, ఆహార ధాన్యాల సరఫరా, సహకార సంఘాలద్వారా జరిగేట్లు చూడాలని హైదరాబాదు కేంద్ర సహకార యూనియన్ అధ్యక్షులు శ్రీ కొండాలక్ష్మణ్ సూచించారు.

నంబరు మూడవ అఖిలభారత సహకార వారోత్సవ సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర సహకార రంగంలో వెలకొన్న పెద్దపరిశ్రమలలో చక్కెర, వస్త్ర పరిశ్రమలు పెద్దవన్నారు. సహకార సంఘాలు కురిసిన వ్యాపిస్తున్నాయనీ, గ్రామీణ ప్రజలు సహకారోద్యమము వల్లగల మేలును గుర్తించారని అన్నారు.

ఆంధ్రాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య వారోత్సవాలను ప్రారంభిస్తూ దేశం స్వాతంత్ర్యం సంపాదించిన తర్వాత, సహకారోద్యమము దేశం నలుమూలలకూ విస్తరించటం ప్రారంభించినదనీ, ఆర్థిక చర్యలన్నీ సహకార సంఘాల ద్వారాజరగటం ఉత్తమమనీ అన్నారు అధికార జాప్యం అనే అడ్డంకి ఉద్యమ పెరుగుదలను అరికడుతున్నదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమితనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ కాసు వెంకటరెడ్డి ప్రసంగిస్తూ, సహకారోద్యమ వ్యాప్తికి, ఉద్యమ కార్యకర్తల నిజాయితీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

.... ....

### టాంకుల అటకాయించిన కమ్యూనిస్టు మహిళల వధ

మధ్యజావాలో జరిగినసంఘటనపై సైనిక బులెటిన్ వివరణ

జకార్తా, నవంబరు 7

మధ్యజావాలోని సోలో నగర ప్రాంగణంగుండా వెళుతున్న ప్రభుత్వయుద్ధటాంకులను వెళ్ళనీయకుండా నిరోధించ ప్రయత్నించిన తొమ్మిది మంది కమ్యూనిస్టుమహిళలను హరాటూర్పులపై కులు వధించినట్లు, సైనిక బులెటిన్ ప్రకటించింది.

ఈ టాంకులు నగర ప్రాంగణముగుండా వెళుతున్నప్పుడు, మహిళలు రోడ్డుకుఅడ్డంగా బాంకెట్లను నిర్మించారనీ, వైదొలగుమని మర్యాదగా సైనికులు కోరగా వీరు నిరాకరించారనీ, హెచ్చరిక కొరకు గాలిలో తుపాకులు పేల్చినా ఈమహిళలుతొలగకపోవటంచేత గత్యంతరంలేక సైనికులు వారిని వధించినట్లుకూడా సైనిక బులెటిన్ వివరించింది.

## త్రిపుర నుండి పాకిస్తానీ చొరబాటుదార్ల తొలగింపు

గౌహతి, నవం 7

అక్రమంగాతమరాష్ట్రంలోకివచ్చిన పాకిస్తానీయులు తొలగించివేయబడినారని త్రిపుర ముఖ్యమంత్రి సచీంద్ర లాల్ సింగ్ నేడు తెలిపారు.

అగర్తలా నుండి ఇక్కడికి వచ్చిన శ్రీ సింగ్ కలకత్తా మీదుగా ఢిల్లీ వెళ్లారు. అక్కడ జరిగే ముఖ్య మంత్రుల సమావేశంలో పాల్గొంటారు.

సరిహద్దులలో పరిస్థితులు ఉద్రిక్తముగా ఉన్నా తమరాష్ట్రంలో మతసామరస్యం పరిపోషించబడినదనీ హిందువులు ముస్లింలు కలిసి ఉంటున్నారని త్రిపురముఖ్యమంత్రి తెలిపారు

.... —

### హిందుస్థాను స్టీల్సు లాభాలు

న్యూఢిల్లీ, నవంబరు 7

1964-65 సంవత్సరంలో ప్రభుత్వరంగములోని హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ రు. 21 మిలియన్‌ల లాభాన్ని గడించింది. 11 సంవత్సరాల కిత్రం ఏర్పరచిన ఈ కంపెనీ లాభాల గడించడం ఇదేప్రథమం.

## పాకిస్తాన్‌తో వచ్చిన పేచీలో భారత విధాన అవగాహన

### యుద్ధవిరమణ స్థిరీకరణ, తర్వాత సైన్యాల ఉపసంహరణతప్ప కాశ్మీర్ ఆంతరంగికపరిస్థితి చర్చనీయం కాదు

### విదేశవ్యవహారాలమంత్రి స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 7

ఇండియా-పాకిస్తాన్ వివాదానికి సంబంధించిన అంశాలకు భద్రతామండలి ఎట్టిపరిష్కారాన్ని సూచించేస్థితిలోలేదని సమితి వర్గాలు పూర్తిగా గ్రహించాయని భారత విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ నేడు పేర్కొన్నారు.

న్యూయార్కునుండి తిరిగి వచ్చిన శ్రీ స్వర్ణసింగు పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వివాదానికి సంబంధించిన అంశాలపై తీర్పుచెప్పే లేక నిర్ణయాలను తీసుకునే అధికార బాధ్యతలుగల వ్యవస్థ భద్రతామండలి కాదని అన్నారు.

కాశ్మీర్‌పై భారత విధానాన్ని సమితి సభ్యదేశాలు ముఖ్యంగా బ్రిటన్ అమెరికాలు బాగా అవగాహన చేసుకున్నాయా? అని పత్రికా ప్రతినిధులు వేసిన ప్రశ్నకు స్వర్ణసింగ్ సమాధానమిస్తూ పైవిధంగా తెలిపారు.

భద్రతామండలి వివాదగ్రస్త ప్రజలు ఒక రాజకీయ రాజధానికి రావడానికి తగుస్థానాలను మాత్రమే [illegible] కాశ్మీరు మండలి కాని [illegible] సంస్థకాని మనకు ఆమోదయోగ్యం కాని నిర్ణయాలు చేయలేకని చానిపరిధి అంతేనని స్వర్ణసింగ్ అన్నారు.

భద్రతామండలి కాశ్మీరుగా చేసిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ అదిపూర్వ విజ్ఞప్తినే పునరుద్ఘాటించినదని యుద్ధ విరమణను స్థిరీకరించి సైన్యాల ఉపసంహరణకు పూనుకొనుమని కోరినదని అన్నారు. పాకిస్తాన్ తన దురాక్రమణను మరుగుపరచుకొనడానికి ఆమ్నూ కాశ్మీర్ రాజకీయ సమస్యపై చర్చను జరిపించాలని భద్రతామండలిలో ప్రయత్నించినదని వివరించారు.

ఖుట్టో భద్రతామండలి తీర్మానముపై సంతృప్తిని వ్యక్తం చేశాడే? అని అనగా అతను వాస్తవంగా సంతృప్తిని పొందిఉంటే దానిని భగ్నము చేయాల్సిన అవసరం మనకేమీలేదని అన్నారు స్వర్ణసింగ్. అతను భద్రతామండలి పూర్వతీర్మానంతోనే సంతృప్తిపడి ఉంటే తిరిగి న్యూయార్కుకు పరుగెత్తి కాశ్మీర్‌పై రాజకీయ సంబంధముగా చర్చను లేవదీయడానికి ప్రయత్నము చేయాల్సిన అవసరమే కలుగకపోయేదన్నారు. కాశ్మీర్ భారతఅంతర్భాగమని, కాశ్మీర్ అంతరంగిక వ్యవహారాలను భద్రతా మండలి చర్చించవీలులేదన్న మన వాదనను భద్రతా మండలి సభ్యదేశాలు గూడా గ్రహించాయని, భద్రతా మండలి సమావేశాలను మనం బహిష్కరించడంకన్నా ఆ స్థితిలో అనుసరించదగిన ఉత్తమ విధానము మరొకటి లేకుండెనని స్వర్ణసింగ్ వివరించారు.

పాకిస్తాన్ దొంగచాటుగా చొరబాటుదార్లను ఆమ్నూ కాశ్మీర్‌లోనికి పంపి వారాధ్యక్షతనశేషమేలేకుండానే కాశ్మీర్ ఆంతరంగిక స్థితిని భద్రతా మండలిలో చర్చకు తేవడానికి ప్రయత్నము చేసినదని దాని ప్రయత్నాలు నమ్ము చేయబడినాయని వివరించారు.

ఖుట్టో భద్రతామండలిలో భారతదేశాన్ని దూషిస్తూ చేసిన ప్రసంగము, ఆడిన దుర్భాషలు పాకిస్తాన్ సాయకులు ఎంతఅసాగరికంగావ్యవహరిస్తుందీ ఇండియాపట్ల ద్వేషాన్ని ఎంతగా వెలిగక్కుతున్నదని ప్రపంచానికి చాటినదని ఉన్నతిలో ఉభయ దేశాల మధ్య ఉత్కట తగ్గి సామరస్యం పెంపొందడము అవాస్తవికమని ప్రపంచ రాజ్యాలు గ్రహించాయని స్వర్ణసింగ్ అన్నారు.

భారతదేశంయుద్ధవిరమణను సంఘటిత పరచి మున్ముందు సైనిక దళాల ఉపసంహరణకు సంబంధించిన పథకాలను మాత్రమే చర్చించుటకు సుముఖముగా ఉన్నదని ఇతర అంశాలవర్చకు తావివ్వదని స్వర్ణసింగ్ తెలిపారు.

## 25 మంది పాక్ సైనికులు హతం

### షాగఢ్‌వద్ద భారతసైనికులు పాకిస్తాన్ ఆటకట్టించినవైనం

న్యూఢిల్లీ, నవం 7

కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినతర్వాత పాకిస్తాన్ దళాలు షాగఢ్ స్థావరాన్ని ఆక్రమించుకొని అక్కడ తమ సైనికుల సంఖ్యను పెంచాలని ప్రయత్నిస్తున్నప్పుడు భారతదళాలు ఎదురుదెబ్బ తీసిన ఫలితంగా 31 అక్టోబరున 25మంది పాక్ సైనికులు హతమైనారని ఆలస్యంగా చేరిన వార్తలు వెల్లడిస్తున్నాయి. తదనంతరం భారతదళాలు పాక్ దళాలను ఈస్థావరంనుండి వెనక్కి తరిమికొట్టి ఖాళీచేయించాయి.

నవంబర్ 5వతేదీరాత్రి రామ్‌గఢ్‌కు ఉత్తరానవున్న చాసో స్థావరంపై పాక్ దళాలు కాల్పులు జరిపాయి. గ్రామస్థులకు పశ్చిమాన వున్న ఒక గ్రామాన్ని కాల్చివేశారు. నవంబర్ 6వ తేదీ తెల్లవారుజామున, షాగఢ్ పై పాకిస్తాన్ జెట్ విమానాలు ఎగిరాయి.

లాహోరు విభాగములో కూడా నవంబరు 5వ పాక్ దళాలు యుద్ధ విరమణను ఉల్లంఘించి కాల్పులు జరిపాయి; ఖేమ్‌కరన్, ఫాజిల్కా, జర్కీకి కొన్ని వైపులనుండికూడా పాక్ సైనికులు కాల్పులు జరుపుతూ అక్రమంగా చొచ్చుకు రావడానికి ప్రయత్నించారు.

ఇవేకాకుండా తిత్వాల్, పూంచ్, గులాతీ విభాగాలలో కూడా భారత రక్షణ దళాలపై పాక్ సైనికులు కాల్పులు జరిపి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారనివార్తలువిపరిస్తున్నాయి. నౌషేరా, మెంధార్, హాజీ-పీర్ కనుమ, ఉరి, తిత్వాల్ రంగాలలో కూడా పాక్ దళాలు కందకాలు, కవ్వింపు బంకర్‌లను నిర్మిస్తుండగా మన సైనికులు చూశారు.

కాశ్మీర్‌లోని బండీపూర్ ప్రాంతంలో వెనక్కి పరుగెత్తి పోతూ పాక్ దుండగులు వదలివెళ్ళిన 6 వేల కాండ్ల మందుగుండు సామగ్రిని భారత సైనికులు స్వాధీనము చేసుకున్నారు.

అమెరికానుండి మనంరాజకీయపరమైన పై ధాన్యసహాయం పొందలేమని కూడా ప్రధాని స్పష్టపరిచారు.

బంగారుబాండ్ల ఉద్యమం సఫలం కాకపోతే ప్రభుత్వం అధికంగా పన్నులను విధించవలసిన అవసరం ఏర్పడగలదని శ్రీ శాస్త్రి హెచ్చరించారు.

## ఫిజీ భారతదేశానికివచ్చి నేరుగాసంప్రదింపులుజరపాలి

### అస్సాంముఖ్యమంత్రి చాలిహా సూచన

గౌహతి, నవం 7

నాగాలాండ్ శాంతి సంఘ సభ్యుడు అస్సాంముఖ్యమంత్రి అగు బిమల్ ప్రసాద్ చాలిహానాగ విద్రోహనాయకుడు ఫిజోను శాంతి సంప్రదింపులకై భారతదేశానికి రావలసినదిగా తాము లేఖ వ్రాశామని తెలిపారు.

కోహిమానుండి ఇక్కడికి వచ్చిన చాలిహా ప్రతినిధులతో మాట్లాడుతూ నేరుగా సంప్రదింపులలో పాల్గొనడానికి ఫిజో భారతదేశానికి రాకుండా ఉండటానికి తమకు కారణాలేవీ కాన్పించడం లేదన్నారు. మైళ్ళ దూరంలో ఉండి సంప్రదింపులు జరుపడముకన్నా ఇక్కడికి ప్రజలకు ఫిజో ఎందుకు సన్నిహితం కారాదని వీరు ప్రశ్నించారు.

భారత దేశానికి ఫిజో రావడానికి ఏమీఅడ్డంకిలేదని ప్రధానిశాస్త్రి అతని భద్రతగురించి హామీ ఇచ్చారన్నారు చాలిహా.

— —

### టి.టి.కె. మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, నవం 7

కేంద్ర అర్థికమంత్రి టి.టి.కృష్ణమాచారి మంగళవారం మాస్కోకు వెళ్లుతున్నారు. వీరు ఢిల్లీకి 18వ తేదీవరకు తిరిగి వస్తారు.

## వర్షాభావం చేత వరంగల్ జిల్లాలో పంటకు దెబ్బ

### ఈ సంవత్సరపు పంట జిల్లా అవసరాలకు మాత్రమే చాలుతుందని అధికార అంచనా

వరంగల్, నవం 7

వరంగల్ జిల్లాలో ఈ సంవత్సరము పండేపంట జిల్లా అవసరాలకు సరిపడు నంతమాత్రమే వుంటుందని, వెనుకటి వలె మిగులుండదని అధికార ప్రతినిధి ఒకరు పత్రికలవారికి చెప్పారు.

ప్రస్తుతం ఆహార ధాన్యాలకు జిల్లా లో కొరత యేర్పడలేదని, ఈ సంవత్సరము సెప్టెంబరు, అక్టోబరుమాసాలలో వర్షం పడకపోవటంచేత వరిపంట దిగుబడి తగ్గవచ్చని కూడా వీరుతెలిపారు.

జిల్లాలోని చిన్నచెరువులన్నీ యెండిపోయాయి. ఒక్కప్రక్కాలప్రాంతంలో తప్ప, జిల్లాలోని మిగిలిన ప్రాంతమంతటా వర్షంపడలేదు. అందుచేత పైర్లు ఎండిపోయాయి. వర్షాభావం వల్ల సుమారు 60వేలఎకరాలపంట దెబ్బతిన వచ్చని అధికార ప్రతినిధి తెలిపారు.

నేల గిడసబారిపోవటం చేత, వేరుశెనగ పంట దెబ్బతిన్నది. నేలలో తేమ లేకపోవటంచేతా, వర్షంతగినంత పడకపోవటంచేతా ఈ సంవత్సరం ఎల్బిపంట కూడా దెబ్బ తింటుందని అనుకుంటున్నారు.

### త్రిపురా సరిహద్దులో పాకిస్తానీల అక్రమాలు

పశువుల కాపరిపై కాల్పులు, ఇద్దరిని లేవనెత్తుక పోవుట

అగర్తలా, నవం 7

త్రిపురాలోని కోవాయ్ సబ్‌డివిజన్ గ్రామం అశారంచారిపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌వారు కాల్పులు జరుపడమువల్ల ఒక పశువుల కాపరి గాయపడినాడు, అతని రెండు ఆవులు చనిపోయాయి.

గాయపడిన పశువుల కాపరి ఆస్పత్రిలో చేర్చబడినాడు. తమ పొలంలో పనిచేస్తున్న రైతు మరియు అతని సోదరిని పాకిస్తానీలు లేవనెత్తుకవెళ్ళారు. జాతపూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఉన్న ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. త్రిపురా సరిహద్దులో చెట్లను గూడా కొట్టుకొని పాకిస్తానీలు వెళ్ళుతున్నారు.

# విశేషంగా విదేశమారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్న కొంత ఎగుమతులు

విదేశాలకు హెచ్చుగా కొంతిని ఎగుమతి చేస్తున్న దేశాలలో ఇండియా ఒకటి. 1964-65లో భారతదేశం సుమారు ఒక కోటి 32 లక్షలు రూపాయల విలువైన కొంతిని ఎగుమతి చేసింది. సరుకునాణ్యం కంట్రోలుపద్ధతులను అమలుజరపడం ద్వారానూ ఎగుమతిచేసేముందు సరుకు నాణ్యాన్ని తనిఖీ చేయడం ద్వారానూ, కొంతిఎగుమతి వ్యాపారాన్ని మరింత విస్తృతపరచడానికి కృషి జరుగుతోంది.

భారతదేశపు కూరలు, పచ్చళ్ళకు గుచికి ప్రపంచవ్యాప్తముగా ప్రసిద్ధిచెందాయి కూరలకు పచ్చళ్ళకు అల్లం మిళాయిస్తే వాటిరుచి ఇరుమడిస్తుందని అందరికీ తెలిసినదే. అల్లం ఎండబెట్టి తగువిధముగా పదును చేసి కొంతి తయారుచేస్తారు. కొంతికు విశేషంగా విదేశమారక ద్రవ్యాన్ని సంపాదించిపెడతోంది. 1964-65 సంవత్సరములోనే భారతదేశం సుమారు ఒకకోటి 32 లక్షల రూపాయలు విలువైనకొంతిని ప్రపంచంలోని ఇంచుమించు అన్ని దేశాలకు ఎగుమతిచేసింది. ప్రపంచం మొత్తంమీద కొంతి ఎగుమతులలో చాలావు సగభాగం భారతదేశంనుంచే జరుగుతున్నాయి.

ఆదిశాలంనుంచి భారతదేశంలో అల్లంపంట వేస్తున్నారు. శృంగ బేర అనే సంస్కృతపదంనుంచి అల్లానికి ఇంగ్లీషుమాట అయిన 'జింజర్' వచ్చింది. గ్రీక్ లాటిన్, లాటిన్ జాతిజార్జ్‌లో భారతదేశం అల్లం వ్యాపారం సాగిస్తున్న పదార్థములో అసంస్కృతంపేరు ఈవిధంగా భ్రష్టరూపం చెందింది. ఇప్పటి పరిశోధనా మధ్య యుగాలలోకూడా భారతదేశం రోమ్ సామ్రాజ్యానికి ప్రాచీన దేశాలకూ కొంతిని ఎగుమతిచేసి సంపదార్జిస్తూ, బంగారు నాణాలను సంపాదిస్తూవుండేది.

నోరూరించడమేకాదు, పబ్లిక్ సరుకూడా ఉపకరిస్తుంది. ఆయుర్వేదవైద్యంలో కొంతికి ప్రాముఖ్యమైనస్థానంవుంది. ఈనాటికీ కడుపునొప్పివచ్చినా, చిన్న చిన్నమరే ఇతరనొప్పులు వచ్చినా కొంతి పొడి వాడుతూ వుండడంకద్దు కూల్ డ్రింకుషాపులలో జింజర్ వానీయము అందరికీ పరిచితమైనదే. మద్యాలను తయారుచేయడంలో కూడా కొంతి ఉపయోగపడుతుంది. ఉదాహరణకు జింజర్ బీర్, జింజర్ బ్రాండీ, జింజర్ వైన్-మద్యపానిషేధం అమలులోలేని రాష్ట్రాలలోనివారికి ఇవి పరిచయమైన పేర్లే. అమెరికాలో జింజర్ ఏల్ అంటే చెవి కోసుకుంటారు, లిటిమువారికి జింజర్ బీర్ అంటే పరమప్రీతి.

భారతదేశమంతటా అల్లంపంట పండుతుంది. కాని కేరళరాష్ట్రంలోనే ఈపంట విస్తీర్ణం హెచ్చు. 1962-63 లో భారతదేశంలో మొత్తం 22 వేల హెక్టరువందల టన్నుల కొంతి ఉత్పత్తి అయ్యిందని అంచనా. అందులో 11,500 టన్నుల కొంతి ఒక్క కేరళరాష్ట్రంలోనే ఉత్పత్తి అయింది.

భారతదేశంనుంచి కొంతి ముఖ్యముగా బొంబాయి కాలికట్, కొచ్చిన్ రేవులమీదుగా విదేశాలకు ఎగుమతి అవుతోంది.

కొద్దినంవత్సరాలక్రితం వరకూ ప్రపంచదేశాలకు భారతదేశం ఒక్కటే చాలావరకు కొంతిని సరఫరా చేస్తూవుండేది. జమైకా, సిలోన్ లిబియోన్, సైబీరియాలు కొద్దిగా మాత్రమే కొంతి ఎగుమతిచేసేవి. కాని ఇప్పుడు తైవాన్ హెచ్చుగా కొంతి ఎగుమతిచేస్తూ భారతదేశానికి పోటీదారైంది.

సరకు నాణ్యంగా వుంటే విదేశాలలో గిరాకీ హెచ్చుతుంది. అందుకని భారతప్రభుత్వం 1965 ఆగస్టు 15 నుంచి నాణ్యం కంట్రోలుపద్ధతులను, అగ్మార్కు పద్ధతిని ప్రవేశపెట్టింది. ఈ చర్యలఫలితంగా కొంతి ఎగుమతులు హెచ్చుగా పెంపొందగలవని ఆశ.

## అన్వరుల్ ఉలూమ్ కళాశాల ప్లానింగు ఫోరం సమావేశం

### డా॥ గౌతమ్ మాథుర్ ప్రసంగం

హైదరాబాద్, నవంబరు 7

ఉస్మానియా విశ్వవిద్యాలయము ఆర్థిక శాఖాధికారి డా॥ గౌతమ్ మాథుర్ మన దేశముపై ఇతరదేశాల దురాక్రమణ దృష్ట్యా రాను రాను మన ప్రణాళికా పథకాలు రక్షణ కార్యక్రమాలకు అనుగుణ్యముగా మార్చాలని అన్వరుల్ ఉలూమ్ కళాశాల ప్లానింగు ఫోరమ్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలిపారు.

ప్రస్తుతము మన దేశములో అత్యుత్తమ ప్రతిభ చెందిన సాంకేతిక నిపుణులు, యంత్రపరికరములున్నాయని. ప్రస్తుతము మనకు కావలసింది దృఢమైన ఆత్మవిశ్వాసము, కార్యదీక్ష, అని ఆయన అన్నారు. మనము మన స్వదేశ ముడిపదార్థాలమీద, స్థానిక కార్మికులమీద, మన స్వంత సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లపై ఆధారపడాలని, వీరు వారివారి విధులు నిర్వర్తించుటలో ప్రపంచములోని వారికి యే మాత్రమూ తీసుపోరని ఆయన అన్నారు.

రక్షణ కార్యక్రమాలు ఆర్థికాభివృద్ధికి అడ్డుపడకూడదని సర్వజనాభిప్రాయము. కాని ఇది సత్యదూరము అన్నారు ఆయన.

రక్షణ అభివృద్ధి కార్యక్రమాల మూలముగా ఎక్కువ ఉద్యోగాలకు ఇతరత్రా అభివృద్ధికి కొత్త మార్గాలు గోచరిస్తాయి. రక్షణ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు ఒకదాని నొకటి నిరోధించకుండా చేయుటకు గమనించవలసిన మూల సూత్రముగా ఉత్పత్తిని ఎక్కువచేసి, వినియోగమును తగ్గించి, అదనముగా మిగిలిన దానిని రక్షణ కార్యక్రమాలకు వినియోగించాలని ఆయనసూచించారు ఈ సద్దుబాట్లన్నీ అంతర్గతంగా జరగాలని కూడా ఆయన అన్నారు.

ప్రస్తుతం చైనావారి తయారీరాజకీయంగా, ఆర్థికంగా మనకొక సవాలుగా పరిణమించగలదని పాకిస్తాన్‌తో సంఘర్షణ సందర్భాన వారి బెట్టాన్ టాంకులను అవలీలగా ధ్వంసం చేయుటలో మనవారు చూపిన సామర్థ్యము మన దేశపు శూర అతిశయమైన శక్తికి నిదర్శనమని ఆయన వ్యక్తపరిచారు. ఆర్థికంగా తీవ్ర అభివృద్ధిని సంపాదించుటకు మన జాతి అంతయు కంకణబద్ధులు కావాలని కూడా ఆయన అన్నారు.

కళాశాల ప్రిన్సిపాలు శ్రీ అలీ అన్వర్ డా॥ మాథుర్‌ను ఆహ్వానించారు.

ప్లానింగ్ ఫోరం కార్యదర్శి శ్రీ కె. దేవేందర్ రావు ఈ సంవత్సరానికి తమ కళాశాల ఫోరం కార్యక్రమాన్ని వివరీకరిస్తూ వారు ఒక వ్యాసరచన పోటీని, ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశామని అన్నారు.

## భద్రితా మండలి తీర్మానంపై భుట్టో వ్యాఖ్య

న్యూయార్క్, నవం 7

ఇండియా-పాకిస్తాన్‌లు యుద్ధ విరమణను పాటించి తమ సైన్యాల పూర్వస్థావరాలకు ఉపసంహరించుకొనాలని భద్రతా మండలి నిన్న చేసిన తీర్మానంపై పాక్ విదేశాంగ మంత్రి భుట్టో వ్యాఖ్యానిస్తూ ఈ తీర్మానము తమకు పూర్తి సంతృప్తిని కల్గిస్తున్నదన్నారు. ఇది కాశ్మీర్ సమస్య శాంతియుత పరిష్కారానికి దోహదం చేయగలదని ఈ తీర్మానానికి తాము బద్ధులమై ఉంటామన్నారు.

# ఆదర్శనారి సావిత్రి

( గత ఆదివారము సంచిక తరువాయి )

గల్గునట్లు చేయుమని" వేడుకొనెను అట్లే గానిమ్ము. నీవుపొమ్ము" అని యముడు వాయువేగమున పోవుచుండెను. సావిత్రి యూ అతి సాహసమున వెంబడించ తొడగెను. మనుష్యులు పోగరిగే మార్గము కాదు, భయంకరమగు భీతిని గరిగించు తోర్వ. ఆమెయందుగలప్రతిభక్తియే ఆమెకుశక్తినిచ్చుచున్నది. యమధర్మరాజు మరలవెనకకుతిర్గి ఇంకనుసావిత్రివెంబడించుట చూచి. క్రుద్ధుడై "నీవంటివారు రాగలిగే తోర్వగాదని తెలియదూ! వెనకకు పో" అని గట్టిగా అరచి చెప్పెను. నీపతి మాత్రము నీకింక దక్కడు. కావలెనన్న మరి యొక్క వర మేదయిన కోరుకొని పొమ్మనెను", అంత ఆమె తనతండ్రి అశ్వపతి మహారాజుకి పుత్రులు గలుగునట్లు వరమీయుమనికోరుకొనెను. "సరి. అదియునూ అట్లేకానిమ్మని" అతడు వడివడిగా పోబోయెను. పతిభక్తి అనే మనోబలముతో ఆమె ఇంకనూ వెంబడింప బోయెను. ఘోర అంధకారమయినచారి, రక్తప్రవాహములయిన నదులు, అడ్డముగా శవముల కుప్పలు, పిశాచములు సంచరించు కావులు.

కారుప్పు చిచ్చులు, నక్కలు, గబ్బిలములు కూయుకూతలు, అటువంటి అపరిమిత ఘోర భయానక అటవియందుప్రాణములతోఏవ్యక్తి యూ ఉండగల్గు కావు కాదని. సావిత్రికి మనసే అంధకారమైయుండెను, యీ జగత్తు ఏమియు గోచరము కావడము లేదు. తన భర్త తనకు దొరకవలెనన్న ఒక్క దృఢవాంఛ తప్ప ఆమెకు మరి ఏదియూ తెలియడములేదు. యమధర్మరాజు మాత్రమే తనపతిని తీసుకు వెళ్ళుచున్నట్లు కనబడుచుండెను. యముడు ఆశ్చర్యము చెంది "ఏమమ్మా! ఏమిధైర్యము! నీపాతివ్రత్య మహిమకు మెచ్చినాడను. కానిమ్ము తొందరగా అఖరివరము మరియొక్కటి నీపతిని తప్ప ఏదైన కోరుకొనుము. అదికోరుకొని వెంటనే నీలోకమునకు నీవు తిరిగిపోవలెను సుమా! సావిత్రియూ, ఒక్క క్షణమాలోచించి, చురుకుగా ఇదిగో ధర్మరాజా కోరుకొనుచున్నాను. నీవు దయాత్ముడవు, ధర్మాత్ముడవు. అయ్యా! దేవా, నేను అనేక పుత్రులకు తల్లినయ్యేటట్లు వరమిచ్చి ఆశీర్వదించి పంపుముతండ్రి పోయెద నవెను. యముడు అతి తొందరలో వరాకున నున్నవాడై ఈ వరమునందుగల అంతరార్థమును పెంటనే గ్రహించలేక "సరి అట్లే అగుగాక" అని ఉత్తరాభిముఖుడయితనవాహనమునుతిర్వచుండ, సావిత్రి వెంటనే ఆయన కాళ్ళమీద అడ్డముగాపడి "మహాప్రభూ! యమధర్మరాజా, సమస్తమునూ తెలిసిన ప్రతిభావంతులు. మీరే ఈవరమిచ్చినట్లు నన్ను ఈనట్టడవిని, వదలిపోవుట న్యాయమా? తండ్రీ! పతివ్రతలయిన హిందూనారీమణులు, రెండవభర్తను స్వీకరించ జాలరని మీకు తెలియనిదా? పరాయిపురుషులను కన్నెత్తి చూడని హిందూ వీరాంగనలకు పరపురుషుని సాంగత్యము పాపకరమనీ, కూడదనీ మీకు విదితమే గదా తండ్రీ. నా ప్రియతమ పతిని నీవు నీవెంట తీసికొని పోవుచున్నాడనే. నావర భీష్ట మెటులాగలదు? నుల్లికనే పుత్రులకు అతనినే కాగలుక, దువరమిచ్చితివే తండ్రీ. అటిఎట్లు' నాకెట్లు పుత్రులు గలగు దయాత్మా! పతినిబాసిన స్త్రీకిపుట్టగతులులేవని యెరుగవా తండ్రీ నీమాట దక్కనీయము, అన్నమాట మరువకుము. నాప్రాణ సమానుడయిన నా ప్రియ భర్త సత్యవంతుని నాకొసగి. చిరస్థాయిగా కీర్తి పొందుము ధర్మరాజాని.

యముడు తనపొరబాటుకుకానే నొచ్చుకొని ఏమియూ చేయజాలక "సావిత్రి. నీవంటి బుద్ధిశాలిని నీ పతివ్రతా శిరోమణులనూ ఏ లోకములోనూ చూచియుండ లేదు. నీభక్తికి, పట్టుదలకు మెచ్చితిని నీ భర్తను నీకిస్తిని సుఖముగాపొమ్ము సంతతముగా నీ భర్తతో నీవు. వెయ్యేండు కాపురము చేయగలవు. "పుత్ర పౌత్రాభి వృద్ధిరస్తు" అని దీవించి వెడలిపోయెను.

సావిత్రి వరబలముచే తనభర్త పడియున్న అడవిలో వచ్చినిలిచెను. భర్త కళేబరముకాను వదలిన విధముననే పడియుండెను. మెల్లిగా తలనుఎత్తి తనపడియందు ఉంచుకొని విసరుచుండెను. మెల్లిగా తలను ఎత్తి తనఒడియందు ఉంచుకొని విసరు చుండెను. ఇంతలోనే ఒక పెద్ద గాడిదిదనుండి మేల్కాంచిన వానివలె సత్యవంతుడు అవలించుచూ కండు మెల్లిమెల్లిగా తెరచి అంతయూ పరికించి చూచుచూ, అబ్బా! సావిత్రీ ఎంతనిద్ర పట్టినదో తెలుసు నా? అనేకరకములయిన విపరీత కలలను గంటిని. ఇదిఏమిచీకటిపడుచున్నదే? ఇంతసేపు నన్ను లేపక కూర్చుంటివేల సావిత్రీ? ఇంటవృద్ధ మాతాపితలు ఏమి అనుకొనుచుండిరో? రమ్ము పోదమని లేచినిలచెను.

## వినోద యాత్రికుల కోసం ఢిల్లీలో క్రొత్తహోటల్

న్యూఢిల్లీ, నవం 7

భారతరాజధాని నగరములోవినోద యాత్రికులకోసం క్రొత్తగా నిర్మించిన రంజిత్ హోటల్‌కు కేంద్ర ప్రభుత్వ నిర్మాణాలు, గృహ నిర్మాణాల శాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నేడు ప్రారంభోత్సవము చేశారు. జనపథ్ హోటల్స్ లిమిటెడ్ అనే పేరుతో వ్యవహరిస్తున్న పబ్లిక్ సంస్థ యాజమాన్యం క్రింద ఢిల్లీలో యిలాంటి హోటళ్ళు నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ పథకముక్రింద నిర్మించినవాటిలో యిది మూడవది. పాతఢిల్లీ, క్రొత్తఢిల్లీల మధ్య మహారాజా రంజిత్‌సింగ్ రోడ్డుపై అన్నింటికీ అందుబాటులో వున్న ప్రాంతంలో ఈ హోటలు నిర్మించడము జరిగింది. యిందులో మొత్తము 240 పడకలు యేర్పాటు చేశారు. 24 పెద్దగదులు వున్నాయి. ఒకరు మాత్రమే వుండే గదికి రోజుకు రూ॥ 22 లు, భోజనానికి పదకొండు రూపాయలు చార్జి చేస్తారు. ఈ గదులలో సర్వవిధములైన ఆధునిక సౌకర్యాలు కల్పించడము జరిగింది.

## గ్రుడ్లకోసం కోళ్ళను పెంచండి

కోళ్ళను పెంచడం మీకు లాభదాయకం.

అవి మీకు గ్రుడ్లను, మాంసాన్ని, మీ తోటకు ఎరువును ఇస్తాయి. పదిమంచి పెట్ట కోళ్ళుంటే రోజుకు అరు గ్రుడ్లూ; 12 సెట్ల కాయగూరల తోట భూమికి లేదా 25 సెంట్ల పరి పొలానికి చాలినంత ఎరువూ లభిస్తాయి.

తినడానికి గ్రుడ్ల కోసం కోళ్ళను పెంచడం చాలా తేలిక మీరు పదిపెట్టలతో ప్రారంభించవచ్చును, పెట్టలు గ్రుడ్లు పెట్టే యంత్రాల వంటివి. కనుక మీరు ఒక్క పుంజును కూడా ఉంచుకోనక్కరలేదు మేలురకపు కోళ్ళ పెన్నుకోండి

ఉత్తరు జాతి కోళ్ళను ఎన్నుకోండి, వైట్ లెగార్న్, రోడ్ ఐలెండ్ రెడ్-వంటి సంకర జాతి కోళ్ళను పెంచడం సులువు; అవి ఇతర కోళ్ళకన్న 15 శాతం ఎక్కువ గ్రుడ్లనిస్తాయి. గ్రుడ్లనివ్వడానికి సిద్ధంగావున్న ఈ జాతి కోళ్ళను కొనండి. కాని అవి గ్రుడ్లు పెట్ట నారంభించడానికి బాగా ముందరే కొనితెచ్చుకోండి, ఎందుకంటే గ్రుడ్లు పెట్టనారంభించిన తర్వాత చోటు మార్చితే పెట్టలు ఒకవేళ దాకా గ్రుడ్లు పెట్టవు.

గూళ్ళు నిర్మించండి

కోళ్ళకోసం గూళ్లు నిర్మించండి. వాటి వా గూళ్ళలోనే ఎప్పుడూ వుంచవచ్చును. ఇట్లా వుంచడంవలన శుభ్రంగానూ వుంటుంది, కోళ్ళకు రక్షణా వుంటుంది. కోళ్ళ గూడును మీదొడ్లో నిర్మించండి, ఒక గోడకు ఎదురుగా, కర్రలు ఆధారంగా ఇనుప వల బిగించి గాల్వనైజ్డ్ ఇనుప రేకులతోగాని, ఎండుగడ్డితోగాని కప్పు నిర్మించండి. స్థానికంగా లభ్యమయ్యే వస్తువులతో విడిడిగా కోళ్ళశాల కట్టవచ్చును. 8 అడుగుల పొడవు అదే వెడల్పుగల గూటిలో 15 కోళ్ళ నుంచవచ్చును. గోళ్ళ గూడు ఎటువంటిదయినా వాటిని పొడిగా శుభ్రంగా వుంచండి. వాటిలో పేలు వగైరా చేరకుండా మందులు చల్లుతుండండి. వాటిలో గాలి బాగా ఆడేటట్లు చూడండి. విషతీతమయిన ఎండ గాడ్పులు తగలకుండా జాపాడండి.

మంచి తిండి పెట్టండి

కోళ్ళ బాగా గ్రుడ్లు పెట్టాలంటే క్రొవ్వు, మాంస కృత్తువు, లవణములు, విటమిన్లుగల పోషకాహారమును వాటికి పెట్టాలి. బజారులో అమ్మే కోళ్ళ దాణాపొడి సంపూర్ణమైన ఆహారం దానిని వాడడం సులభము, మంచిది కూడా.

కాని మీరే కోళ్ళ తిండి తయారు చెయ్యదలచితే ఇదిగో వీటితో చేయండి.

| దంచబడిన మొక్కజొన్న, ఓట్సు బార్లీ, జొన్న, కంబు, సెనగలు, లేక రాగి. లేక చవకగా దొరికితే బంగాళా దుంపలు | భాగములు (తూకం ప్రకారం) |
|---|---|
| గోధుమ కవుడు లేక బియ్యం తవుడు | 20 |
| వేరుశెనగ పిండి | 15 |
| చేప పొట్టు లేక మాంసపు పొట్టు | 5 |
| సున్నపు పొడి | 3 |
| ఆవిరిలో ఉడికించిన ఎముకలపొడి | 1 |
| ఉప్పు | 1/2 |

పండిన ఆకుకూరలు లేక తాజా ఆకుకూరలు ఎంత తింటే అంత

పైవాటి నిన్నటి నిన్నటి బాగా కలిపి తర్వాత కోళ్ళకు పెట్టాలి. ఎ మిది వారాలాగాని అంతకన్న ఎక్కువగాని వయసున్న కోళ్ళకు నాలుగు అయిదు ఔన్సుల ఆహారం ఇవ్వండి,

కోళ్ళకు సదా త్రాగడానికి మంచి నీరుండేటట్లు చూడండి.

పద్ధు వాయండి

వ్యాపారంలో వలెనే మనఖర్చుల పద్ధుడు వ్రాయండి, ఎన్ని కోళ్ళున్నాయి, ఏదేది ఎన్నెన్ని గ్రుడ్లనిచ్చింది. కోళ్ళ మీదఖర్చెంత, వాటినుండి రాబడి ఎంత అన్నీ శ్రద్ధగా వ్రాయండి, ఇందువలన కోళ్ళ పెంపకం సులభమూ లాభదాయకమూ అవుతుంది.

మీ కోళ్ళను అతి జాగ్రత్తగా కనిపెట్టి వుండండి. ఒక్క క్షణం కూడా అశ్రద్ధ చేయకండి పక్కలు, తోడేళ్ళు మొదలయిన వాటి వాత మీ కోళ్ళ పడకుండా చూడండి. క్రిక్కిరిసి వుండేటట్లుగా గూటిలో కోళ్ళుంచకండి.

పేలు వగైరా కోళ్ళకు పట్టకుండా అనుదుపుడు పరీక్షించండి. నాలుగు నెలలకోసారి కోళ్ళపై 'గెమాక్సిన్' మందు పొడి చల్లండి దిగాలుపడి కూచున్న కోడి కన్పిస్తే దానిని విడిగా తీసి మంచి ఆహారం ఇవ్వండి గూటిని శుభ్రంగా పొడిగా మందు చల్లివుంచండి. గూటి నేలపై చెత్తను అపుడపుడు తిరగ వేస్తుండండి.

రోగిష్టి కోడి కన్పిస్తే తక్షణం దానిని వేరు చేయండి రోజూ గూటి నుండి ఒక నిర్ణీత సమయానికి గ్రుడ్లను సేకరించండి.

సాధారణంగా కోడి మొదటి సంవత్సరంలో బాగా గ్రుడ్ల పటు తర్వాత క్రమంగా గ్రుడ్ల సంఖ్య అగుతుంది. కనుక ప్రతివాడు పాత కోళ్ళ స్థానేనే క్రొత్త వాటిని పెంచండి.

మీ కోళ్ళను ఆరోగ్యంగా వుంచే విషయమై పశువుల (వెటర్నరీ) వైద్యుడు సాయపడగలడు. ఏదయినారోగం తగిలిందన్న అనుమానం కలగగానే ఆయనను పిలవండి. మీ గ్రామ పశువైద్యాని దగ్గరి కోళ్ళ అభివృద్ధి అధికారిగాని మీకు సాయం కయ్యడానికి సిద్ధంగా వున్నారు.

కోళ్ళ పెంపకం నేడే ఆరంభించండి!

(ఎఫ్. ఐ. యు.)


సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
జనరేషన్ సర్కిల్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్

## టెండర్ నోటీసు

దిగువ యివ్వబడినప్రకారం హుసేన్‌సాగర్ పవర్ హౌస్‌లోవున్న బొగ్గు బూడిద కొనుటకు తీసుకొనివెళ్ళుటకు దిగువవారిచే డూప్లికేట్‌లో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్ డాక్యుమెంట్లు వివరణాత్మకమైన స్పెసిఫికేషన్లు ఛీఫ్ ఆఫ్ కాంట్రాక్ట్ జనరేషన్ సర్కిల్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్ నుండి సూపరింటెండింగ్ ఇంజనీర్, జనరేషన్ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు వారికి పైన చ్రాస్డు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా కోరబడిన టెండర్ నెత్ ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండరు తెరచేతేదీన టెండరు అమ్మబడదు. టెండర్లు పేర్కొన్న తేదీలలో మ॥ 1-0 గం॥ వరకు స్వీకరించి సా॥ 8-0 గం॥ తెరువబడును.

| వరుస సంఖ్య | టెండర్ నెం, | స్పెసిఫికేషన్ | తెరచే తేది | సెట్టు రేటు |
|---|---|---|---|---|
| 1. | ఎస్ఇ/జిఎస్/హెచ్/9 | హుసేన్ సాగర్ పవర్ హౌస్ వద్ద బొగ్గు బూడిద అమ్మకం, తీసివేయుట | 24-11-65 | రు. 5-10 పై |

మీర్ అహమద్ హుసేన్‌ఖాన్
సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరేషన్)
హైదరాబాద్

## కలప వేలము ప్రకటన

కంట్రాక్టర్లకు సమస్తజనులకు ఇందుమూలముగా తెలియజేయునదే మనగా ఫారెస్టు కంట్రాక్టు రూల్సు ప్రకారము అదిలాబాద్ జిల్లా నిర్మల్ ఫారెస్టు డివిజన్ లోని కలపకూపులు మరియు ఇతర అటవీ ఫలసాయముల 1966 వ సాంవత్సరిక వేలములు 19 వ నవంబర్ 1965 వ తేదీన ఉదయము 11 గం॥ ల నుండి నిర్మల్ డివిజన్ అటవీశాఖ కార్యాలయపు వేలమువాలులో బహిరంగముగా జరుపబడును.

మహమ్మద్ అఫ్జల్‌హుసేన్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
నిర్మల్.

## వేలము ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీశాఖ

ఇందుమూలమున తెలియచేయునది యేమనగా హైదరాబాద్ ఫారెస్టు డివిజనుకు చెందిన కర్రకూపులు, తంగేడు మరియు రేలచెక్క మరియు చిన్న తరహా ఇతరసంపదల వార్షికవేలము 1966 వ సంవత్సరముకుగాను తేదీ: 17 వ నవంబరు 1965 బుధవారము ఉదయము 11-00 గంటలకు అటవీశాఖ ముఖ్య సంరక్షణాధికారి కార్యాలయము నైఫాక్ హైదరాబాద్ నం. 22 ఆవరణములో గల డివిజనల్ అటవీశాఖాధికారి కార్యాలయములో జరుగును. ఈ వేలము గురించి వివరమైన ప్రకటన జారీచేయనైనది. ఇతర వివరములు అటవీశాఖ డివిజను కార్యాలయము హైదరాబాద్‌లో గాని లేక దానికి చెందిన ఫారెస్టు రేంజు కార్యాలయములో [illegible] వచ్చును.

[illegible]
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
హైదరాబాద్.

## తంతి తపాలా శాఖ ఆంధ్రా సర్కిల్

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరములలో తప్ప ఆంధ్రాసర్కిల్ టెలిఫోన్ ఆపరేటర్ల పదవులకు దరఖాస్తులుకోరబడుచున్నవి. స్త్రీలు అర్హులు. పదవులు శాశ్వతమైనవి. అయితే భాయముచేయవచ్చును. లేక అనిశ్చయంగా కొనసాగించవచ్చును.

వేతనం :- రు. 110-4-150-5-175- ఇబి-6-205- ఇబి-7-240 మరియు మామూలు అలవెన్సులు.

విద్యాయోగ్యతలు :- కాలేజీకోర్సుకు లేక కాష్ట్రప్రభుత్వంలో గుమస్తా సర్వీసుకు అర్హతకు ఏ రాష్ట్రములోనైన యూనివర్సిటీ లేక బోర్డుచే నిర్వహించబడి ఇంగ్లీషు సబ్జెక్టుగా మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షప్యాసై వుండాలి హయ్యర్ సెకండరీ స్కూల్ రివ ఫారం లేక 11 వ తరగతి ప్యాసు అంగీకరించబడదు. అవసరమైన అదనపు యోగ్యతలు. (ఎ) కనీసమైన ఎత్తు 4'10" (బి) కలర్ అంధత్వం వుండకూడదు (సి) మంచిశరీర దార్ఢ్యత. (డి) బాగా వినిపించుట. (ఇ) ధారాళమైన స్పష్టమైన ఉచ్చారణ (ఎఫ్) ఇంగ్లీషు మరియు స్థానికభాషలలో ధారాళంగా మాట్లాడుటకు అర్హత.

వయస్సు :- 1-1-1966 కు 18 సం॥ - 28 సం॥ మధ్య వయస్సు వుండవలెను. షెడ్యూల్డు తరగతులు షెడ్యూల్డుజాతుల అభ్యర్థులకు 5 సం॥ ఉన్నత వయఃపరిమితి సడలింపుగలదు. నిరాశ్రయులైన స్వర్ణకారులు మరియు బర్మాశాంతిశీలులు మొదలగు ఇందువర్గములకు గరిష్ఠ వయఃపరిమితి సడలింపు కూడా కలదు. (దరఖాస్తుఫారంతో యివ్వబడిన సూచనలలో వివరములు లభించును.)

అభ్యర్థులకు సూచనలప్రతులతోగల దరఖాస్తుఫారములు హైదరాబాద్ జనరల్ పోస్టాఫీసు, అన్ని ప్రధానపోస్టాఫీసులలో, డిపార్టుమెంటల్ సబ్‌పోస్టాఫీసులలో, డిపార్టుమెంటల్ సబ్‌పోస్టాఫీసు లన్నిటిలోను మరియు ఆంధ్రా సర్కిల్‌లోని టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో 8-12-65 వరకు పొందవచ్చును. ఆంధ్రప్రదేశ్ వెలుపల వున్నట్టి అభ్యర్థులు దరఖాస్తుఫారములను పోస్టుద్వారా, పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం, ఆంధ్రాసర్కిల్, హైదరాబాద్-1 నుండి పొందవచ్చును.

కోరబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు ఫారములు నేరుగా కాని లేక సమీపమునగల ఎంప్లాయిమెంటు ఎక్చేంజి కార్యాలయాని పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రా సర్కిల్, హైదరాబాద్-1 కు 8-12-65 తేదీవరకు అందునట్లు పంపవలెను. 8-12-65 తరువాత వచ్చే దరఖాస్తులు నిరాకరించబడును.

ఉన్నత విద్యాయోగ్యతలు, కీడలు మరియు మౌఖికపరీక్ష యోగ్యతను బట్టి బోనస్ మార్కులనే హెచ్చించండి యూనివర్సిటీ లేక బోర్డుచే నిర్వహించబడు మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షలో పొందే మార్కుల అగ్రిగేట్ శాతముపైన ఎన్నిక ఆధారపడివుండును. తమ ఎన్నికకు సంబంధించి దరఖాస్తుదార్లతో సవిధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఎన్నికైనవారికి మాత్రమే ఫలితములు తెల్పబడును. ఎన్నికైనవారు నియామకమునకు పూర్వం నిర్ణీత శిక్షణకు వెళ్ళవలసివుండును. మరియు శిక్షణ మరియు నియామకమునకు పూర్వం సెక్యూరిటీ చేయవలసివుండును.

ఖాళీల వివరములు

| డివిజన్ పేరు | లభించే ఖాళీలు | | | మొత్తం |
|---|---|---|---|---|
| | రిజర్వు కానివి | షెడ్యూల్డు తరగతులు | షెడ్యూల్డు జాతులు | |
| టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డివిజన్ | | | | |
| 1. గుంటూరు | 54 | 9 | 3 | 66 |
| 2. హైదరాబాద్ | 28 | 4 | 2 | 34 |
| 3. కర్నూల్ | 9 | 1 | — | 10 |
| 4. విజయవాడ | 13 | — | 1 | 14 |
| 5. విశాఖపట్నం | 13 | 2 | — | 15 |

DA-6 (404)/65



టెలిగ్రామ్ "అగ్రివర్సిటీ" టెలిఫోన్: 86826

## ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ

క్యాంప్ ఆఫీస్ "దిల్‌కుషా" హైదరాబాద్-4

### సవరణ టెండర్ నోటీసు

42/ఎపిఎయు/యుఇ/65 తేదీ: 29-10-65

ఇంతకు ముందు ప్రచురించిన సవరణ టెండర్ నోటీస్ నెం: 42/ఎపిఎయు (యుఇ)/65 తేదీ: 1'-10-65కు దిగువప్రకారం మళ్ళీ సవరణ చేయబడింది.

దిగువ నుదాహరించిన పనులకు కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండియన్ రైల్వేలు లేక మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసులలో రిజిస్టరయిన ఎస్టాబ్లిష్డు కంట్రాక్టర్ల మండి యూనివర్సిటీ ఇంజనీర్ చే యూనివర్సిటీ ఇంజనీర్ కార్యాలయం "దిల్‌కుషా" హైదరాబాద్-4 కు 22-11-65 సా॥ 15-0 గం॥ లోపున అందునట్లు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 22-11-65 సా॥ 15-30 కు తెరువబడును.

| వరుస సంఖ్య | పని పేరు | కంట్రాక్టు అంచనా విలువ | కంట్రాక్టు స్వరూపం | చెల్లించవలసిన ధరావతు విలువ | టెండర్ ఖరీదు | పూర్తి చేయవలసిన గడువు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| (1) | హైదరాబాద్ సమీపమున రాజేంద్రనగర్‌లో అగ్రికల్చర్ కాలేజీకి భవనముల నిర్మాణం. | 35 లక్షలు | L-S | 37,500/- | 102/- | 21 నెలలు |
| (2) | హైదరాబాద్ సమీపమున రాజేంద్రనగర్‌లో వెటరినరీ కాలేజీకి భవనముల నిర్మాణం. | 35 లక్షలు | L-S | అవిచేయబడింది | 102/- | 21 నెలలు |
| (3) | హైదరాబాద్ సమీపమున రాజేంద్రనగర్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ హాస్టల్ భవనముల నిర్మాణము. | 12 లక్షలు | L-S | 30,000/- | 102/- | 15 నెలలు |

గమనిక : (1) టెండర్ డాక్యుమెంట్లు 10-11-65 నుండి 20-11-65 వరకు అన్ని పనిరోజులలో పనివేళలందు అమ్మకమునకు లభించును. టెండర్ డాక్యుమెంట్లకు దరఖాస్తు 9-11-65 వరకు య

# ఇండోనీషియా విప్లవ విజయానికి మూడువర్గాల సహకారం

## అవసరమని మంత్రిమండలి సమావేశంలో డా. సుకర్నో వివరణ

సింగపూర్, నవం 7

సెప్టెంబరు 30 న జరిగిన కుట్రలో కమ్యూనిస్టులకు పాలుపంచే అందుకు వారిని దండి చవలసిందేనని ఇండోనీషియా అధ్యక్షులు డా. సుకర్నో అన్నట్లు జకార్తారేడియో ప్రసారము చేసింది.

కమ్యూనిస్టుపార్టీలోని కొనివర్గాలు ఈ తిరుగుబాటులో పాల్గొనిఉండవచ్చనీ, అందుచేత పార్టీని మొత్తంగా అందుకు నిందించకూడదనీ అధ్యక్షులు అన్నారు. ఇట్టి తప్పిదాన్ని కమ్యూనిస్టులు మాత్రమే చేయలేదనీ, జాతీయవాదులు, మతవర్గాలు కూడా యిట్టి తప్పిదాలను చేశాయనీ అన్నారు.

నిన్న అధ్యక్షుని బోగోర్ భవనములో జరిగిన మంత్రివర్గ సమావేశములో ఈ విషయాలను సుకర్నో చెప్పారు.

ఇండోనీషియాలో విప్లవం జయప్రదము కావాలంటే మూడు వర్గాల వారూ "నాసకాం" పథకముక్రింద పరస్పరతతో సహకరించి పనిచేయాలని ఇండోనీషియా అధ్యక్షులు వివరించారు ("నాసకాం"పదం జాతీయవాదులు మతవాదులు, కమ్యూనిస్టులు -- ఈ మూడువర్గాల సహకారానికి సంకేతం)

## అమెరికా సైనికులకు వ్యతిరేకంగా విష సర్పాల వాడకం

### వియత్నాం గెరిల్లాల కొత్త ఎత్తుగడలు

సైగాన్, నవం 7

వియత్కాంగ్ గెరిల్లాలు ఇప్పుడు విషసర్పాలను కూడా పరిభుత్వదళాల మీదా, అమెరికావారి మీదా ఆయుధాలుగా వినియోగిస్తున్నారు.

కమ్యూనిస్టుదళాల రహస్యస్థావరమ[illegible] ఒకటి మధ్య అమెరికా[illegible] మయింది. దానిలో [illegible] శవాలు కనుగొనబడ్డాయి. [illegible] ఎవరైనా కమ్యూనిస్టు గెరిల్లాలు దాగి ఉన్నారేమో చూడాలని ఒక అమెరికా సైనికుడు చొరబడగా పాములన్నీ అతన్ని కరచి పరిగాయి.

అమెరికా తమదాడులను తీవ్రతరం చేసిన కొలదీ వియత్కాంగ్ వారు ఇట్టి కొత్త ఎత్తులను పన్నటం ప్రారంభిస్తున్నారు.

## భారత-పాక్ సైనికాధికారుల ఆనందోత్సాహాలు

### కాల్పులవిరమణ ఒప్పందం కుదిరినందుకు

న్యూఢిల్లీ నవం 8

భారత-పాకిస్తాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రకటన వెలువడిన వెంటనే యుద్ధరంగములో ఒకచోట భారత- పాకిస్తాన్ సైనిక అధికారులు ముందుకువచ్చి కరచాలనం చేస్తూ పరస్పర అభినందనలు తెలియ చేసుకొన్నారు. ఈ సన్నివేశం కాబూలు ఫొటో ఒకటి అమెరికా నుంచి వెలువడే "న్యూస్‌వీక్" అనే పత్రిక అక్టోబర్ 4వ తేదీనాటి సంచికలో ప్రచురితమైంది. ఈ ఫొటోతో ఈ కాల్పుల విరమణపై ఒక వ్యాసం కూడా ప్రచురించారు. శాంతి సాధనకు కేవలం వ్యతిరేకులయిన పాక్ నాయకులు ఈ సంచిక కాబూలు ప్రతులను అప్పుచేసి ఆ ఫొటో ఉన్నంత మేరకు భాగము తీసివేసి వేశారు. దీనిబట్టి భారత, పాక్ సైనికాధికారులు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినందుకు యెంతో సంతోషించారనీ కాని పాక్ నాయకులు ఇందుకు వ్యతిరేకించారనీ స్పష్టంఅవుతోంది.

కాందూరులో దళపతుల శిక్షణపొందిన వారు సమర్పించిన గౌరవ వందనాన్ని పంచాయత్‌రాజ్ మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ఈనెల 2న స్వీకరించారు.

## యుద్ధకాలంలో అధిక కాపీలను ప్రచురించే పత్రికలకు

### అదనపు న్యూస్‌ప్రింట్ ఇచ్చినట్లు వెల్లడి

కొత్తఢిల్లీ, నవంబరు 7

భారత-పాకిస్తాన్ యుద్ధకాలంలో వార్తాపత్రికలకు డిమాండు హెచ్చిందనీ అందుకు అనువుగా వీటికి న్యూస్‌ప్రింటుకాగితాన్ని అదనముగా ఇచ్చారని సమాచారమంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటరీ సంప్రదింపుసంఘములో వెల్లడించబడింది. ఈ అదనపు కోటా పదివేలకు మించి అమ్ముడుపోయే పత్రికలకు మాత్రమే ఇచ్చారు

పాకిస్తాన్ మన ఓడలను అటకాయించి దానిలోని సరుకును స్వాధీనం చేసికొనుట వల్ల మనదేశానికి వస్తున్న న్యూస్‌ప్రింట్ కాగితం అచ్చట చిక్కుపడింది ఈ లోటును భర్తీ చేయుటకు స్టేట్‌ట్రేడింగ్ కార్పొరేషన్ వద్దఉన్న స్టాక్‌ను ది న్యూస్ ప్రింటు ఇవ్వనున్నారు.

## భారత నౌకాదళం చేతిలో పాకిస్తాన్ జలాంతర్గామికి దెబ్బ

### ఈ జలాంతర్గామి అధికారులకు వీరపతక బహూకరణ!

కొత్తఢిల్లీ, నవంబరు 7

అమెరికా పాకిస్తాన్‌కు అరువిచ్చిన ఘాజీ అనే జలాంతర్గామి భారతీయ నౌకాదళం కతిలో దెబ్బతిని[illegible]ఉండవచ్చని, నావికాదళకార్యదర్శి రాత్ తెలియజేశారు.

కరాచీ నౌకాదళానికి చెందిన [illegible] సంకేతం ముంచివేయడంకు ఈ జలాంతర్గామి అధికారులకు ఆయూబ్ "వీర" పతకాలిచ్చినట్లు వార్త విన్న తర్వాత, దీనికి మూలమేమిటా అని విచారిస్తే ఈ సత్యం బైటపడింది.

యుద్ధం జరుగుతున్న రోజుల్లో పాకిస్తాన్ జలాంతర్గాములు మన తీర ప్రాంతాలకు వచ్చే అవకాశమున్నదని మన నౌకాదళం జాగ్రత్తగా కాపలా కాసింది. అనుకొన్నట్లే కశ్మీ జలాంతర్గాములు కనుపించాయి. మన నౌకాదళంలోని "ఘాజీ"జలాంతర్గామిపై కాల్పులు జరపటంచేత, దీనికి కన్నం పడి ఉండవచ్చని, ఆ దెబ్బను కనుగొన్నందుకు దానిఅధికారి "వీర" పతకం ఇవ్వబడివుండవచ్చనీ మన నౌకాదళం వారంటున్నారు. ....×

## భర్త ప్రాణరక్షణకు భార్య ప్రాకులాట

### ఉరిశిక్ష అమలును బాయిదా వేయించిన ఉదంతం

మద్రాసు, నవం 7

మరణశిక్ష విధించబడిన భర్త ప్రాణరక్షణకు భార్య ప్రాకులాడుతున్నగాథ ఒకటి తెలియవచ్చింది.

మద్రాసు రాష్ట్రానికి సంబంధించిన కృష్ణస్వామి గౌండర్ అనే అతనికి మరణశిక్ష విధించబడింది; మద్రాసు హైకోర్టు శిక్షను ధృవపరచింది. అతనికు ఈతని భార్యతమనాలికను వేడుతూ గవర్నరుకూ, రాష్ట్రపతికి పంపుకొన్న విజ్ఞాపన కూడా తిరస్కరించబడింది. తిరిగి రాష్ట్రపతికి మనవిని పంపుతూ నిందితుని భార్య మరొకసారి విజ్ఞప్తి పంపుకొన్నది. దీని ఫలితం తేలేవరకూ ఉరిశిక్ష అమలును వాయిదా వేయించమని ఆమె హైకోర్టులో పెట్టుకున్న రిట్ పిటిషన్ జడ్జీ ఆమోదించి ఆమె కోరినట్లు శిక్ష అమలు వాయిదాకు ఉత్తరువు చేశారు.

అర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి విశాఖపట్నంలో 7 రోజులపాటు నిర్వహించిన దళపతుల శిక్షణతరగతి ముగింపుసమావేశంలో ప్రసంగించారు.

## హైదరాబాద్ ప్రాంతీయ పరిశోధన లయం

### జరుపుతున్న ప్రయోగాలు - పరిశోధనలు

హైదరాబాద్, నవం7

హైదరాబాద్ పరిశోధనాలయంలో తయారుచేసిన హైడ్రోజనేటెడ్ కాస్టర్ ఆయిల్ ఇప్పుడు విరివిగా విదేశములకు ఎగుమతవుతున్నదని దీని వలన అమూల్యమైన విదేశమారకద్రవ్యాన్ని సంపాదించ గలుగుతున్నామని ఈ ఆయిల్ ప్రత్యేకంగా జెట్ ఇంజన్లలో ఒరిపిడిలేకుండా ఉండుటకు విరివిగా ఉపయోగ పడుతున్నదని పరిశోధనాలయ డైరెక్టర్ డా॥ జి ఎస్. సిద్ధు వ్యక్తపరిచారు.

పరిశోధనాలయంలో తయారైన వివిధ వస్తువులలో ఎక్కువగా విదేశమారక ద్రవ్యాన్ని సంపాదించుటకుపయోగించునది అల్యూమినం జింక్ ఆక్సైడ్ రంగులు. ఇవి అన్ని విధాలా రెడ్ లెడ్‌తో సమానముగా పనిచేయుచున్నవి. ప్రస్తుతం ఎక్కువ విదేశమారక ద్రవ్యాన్ని వెచ్చించి ఈ రెడ్ లెడ్‌ను మనందిగుమతిచేసుకుంటున్నామనీటికి తోడుఅడుటను నిరోధించుటను ఈ రంగును ఉక్కుకు పైపూతగా వాడుచున్నాము. ఓడల అడుగుభాగాలకు పూతపూయుటకుగాను విరివిగా మనము దిగుమతి చేసుకుంటున్న రంగులకు బదులుగా ఇప్పుడు ఈ పరిశోధనాలయంలో మన దేశములో విరివిగా దొరుకు జీడిగింజల పైతొక్కల నుండి వెలువడురసములో రంగులనుతయారు చేయుచున్నారు.

ఇతరకుపూర్వం విశేష ద్రవ్యమును వెచ్చించి విదేశముల నుండి తెప్పించు గంధకముతో తయారవుతున్న గంధకామ్లమునకు బదులు ఇప్పుడు మన దేశములో దొరకు ఫెల్‌స్పార్ నుపయోగపరచి ఈ పరిశోధనాలయంలో ఎరువులు తయారు చేయుచున్నారని ఆయన అన్నారు.

దూది విత్తనాల నుండి నూనెను తీయుటకు ఈ పరిశోధనాలయంలో ఒక ప్లాంటు ఏర్పాటు చేశారు. ఇది ఇంతవరకు దిగుమతి 2టన్నుల నూనెను మాత్రము ఉత్పత్తి చేస్తుండినది. దీనిని దిగుమతి 5 టన్నుల నూనె ఉత్పత్తి చేయునట్లుగా అభివృద్ధిపరచదలిచారు. ఈ నూనెను విదేశములకు ఎగుమతి చేయు అనుకూలాలను గురించికూడా వీరు పరిశీలిస్తున్నారు.

ఈ సంస్థ పరిశోధనలు జరపడమే కాక ఇంజనీరింగ్ విషయాల్లో సంప్రదింపుల చారుగా వ్యవహరిస్తున్నారని కూడా డా॥ సిద్ధు అన్నారు.

వీరు కోటి రూపాయలతో నిర్మించబడిన పూడు ప్రాజెక్టులకు చెందరులు సమర్పించారని ఆయనఅన్నారు ఈ మూడు చెందర్ల సంబంధంగా వీరు నిర్మించబోవు ప్లాంటుల నిర్మాణానికి విరివి -5 లక్షల విదేశమారక ద్రవ్యం మాత్రమే చాలువన్నారు ఆయన.

ఇంజనీరింగు సంస్థలకు సంప్రదింపుల చారులుగా వ్యవహరించి నందులకు రాయల్ టీమ్ రీత్యా ఉత్పత్తి విభాగముల నేర్పాటు చేయుటలోను వీరి ఆదాయం క్రమేపి హెచ్చుతున్నదని గత సంవత్సరంలో ఈ రీత్యా పరిశోధనాలయానికి 12 లక్షల ఆదాయము వచ్చిందని ఆయన అన్నారు.

హైదరాబాద్ నిఘటక్ ప్రగ్సు ప్రాజెక్టు వారికి అవసరమగు ప్రాథమిక రసాయనాలు, మధ్య మధ్య అవసరమగు పదార్థాలను తయారుచేయు కార్యక్రమాన్ని ఈ పరిశోధనాలయం వారు నిర్వహిస్తున్నారు. దేశంలో విరివిగా వెలయగుచున్న సాల్టు రకములయినుగంధ రసాయనాలను తయారుచేయు నిమిత్తం వీరు ఒక ప్రధాన ఇండియన్ పథకంలో ఒక ఒప్పందము కూడాచేసుకున్నారనిఆయనఅన్నారు

.....

## జాతీయ వ్యవసాయ ప్రదర్శనం

### నవంబరు 66 నాటికి వాయిదా

జయపూర్, నవం 7

జయపూర్‌లో 14 జనవరి 66 నుండి 14 మార్చి వరకు జరగవలసివున్న కాలుగో జాతీయ వ్యవసాయ ప్రదర్శనము నవంబర్-డిసెంబర్ 1966నాటికి వాయిదా పడింది.

కొన్ని అనివార్యకారణాల వలన ఈ వాయిదా తప్పనిసరి అయినదని నేడు జాతీయ వ్యవసాయ ప్రదర్శనం జాయింట్ డైరెక్టర్ ఒక ప్రకటన చేశారు.

## ఆహార స్వయం సమృద్ధికై ఇంటింటా ప్రచారం

### ఎ.పి.సి.సి. మహిళా విభాగ్ విజ్ఞప్తి

హైదరాబాద్, నవం 7

ఆహార ధాన్యాల విషయములో స్వయం పోషకత్వాన్ని సాధించే నిమిత్తము అన్ని విధాలుగా ప్రజలను ప్రోత్సహించి అయత్నము చేయాలని ఏ.ఐ.సి.సి మహిళావిభాగము వారు మహిళా సభ్యులకు ఒక సర్క్యులర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తి దృష్ట్యా అంధ్రప్రదేశులో ఇంటింటా మహిళా సభ్యులు ప్రచారంచేయాలని ఎ.పి.సి.సి. మహిళా విభాగ్ కన్వీనర్ శాసన సభ్యురాలు శ్రీమతి టి. కాంతాబాయి జిల్లాలలోని జాయింట్ కన్వీనరు లందరినీ ఆదేశించారు.

ప్రజలు ఆహార పదార్థాలను పొదుపుగా వాడుకోవాలని, ఉత్సవాలు పండగల సందర్భాలలో సాధ్యమైనంతవరకు ఆహారాన్ని వృథాగా కాకుండా చూడాలని, రైతులకు కావలసినంత సహాయం చేయడానికి ముందుకురావాలని, ఆహార అలవాట్లలో మార్పులు చేసుకొని వనరులను కనీసం వారానికి ఒకపూట భోజనము మానివేసి ఆహార ధాన్యాల స్వయం సమృద్ధిని సాధించాలని ఏ.ఐ.సి.సి. సర్క్యులర్ వివరించింది.

పై విషయాల ననుసరించి మహిళలు ప్రత్యేకంగా పంట ఇళ్ళల్లో తమస్వంత కృషి ద్వారా తప్పక ఆహారము విషయములో స్వయం పోషకత్వాన్ని సాధించడానికి దోహదం చేయగలరని కూడా ఆ విజ్ఞప్తి అభ్యర్థించింది.

## నగరాలలోని రవాణా సమస్యలు

### సత్వర పరిష్కారానికి చర్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 7

దేశంలోనిపెద్దనగరాల రవాణా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి తగు చర్యలు అవసరమనీ, ఆ సమస్యల పరిశీలనకు ప్రణాళికా ప్రాజెక్టుల సంఘం నియమించిన ప్రత్యేక సంఘం గట్టిగా సిఫార్సు చేసింది. శ్రీ పి. హెచ్. కర్న అ సంఘానికి అధ్యక్షులు. ఈ పరిశీలక బృందం తొలి సమావేశం నేడిక్కడజరిగింది. ప్రణాళికా రచన సంఘసభ్యులు శ్రీ కర్నాల్ సింగ్ ఈ సమావేశాన్ని ప్రారంభించారు.

వచ్చే 25సంవత్సరాలలోపల రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకొని రవాణాల వ్యయాన్ని, ఎదురయ్యే ప్రతిబంధకాలనూ జాగ్రత్తగా పరిశీలించి పెద్ద నగరాలకు సమన్వితరవాణా వ్యవహారాల పథక ప్రణాళికను తయారు చేయాలని ఈ సమావేశంలో సూచించారు. ఈ పరిశీలక సంఘం సభ్యులు ఢిల్లీ, మద్రాసు, బొంబాయి నగరాలలోని రవాణా వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తున్నదీ తెలుసుకొంటారు.

.....

## ఉత్తర వియత్నాం ఔషధ ప్రయోగకేంద్రం విధ్వంసం

సైగాన్, నవంబర్ 7

హోచాయిన్ 56 కిలోమీటర్ల దూరంలో వున్న ఔషధ ప్రయోగ కేంద్రాన్ని అమెరికా విమానాలు దాడి చేసి నాశనం చేసినట్లు నిన్న ప్రకటించబడింది.

ఈ ఔషధ ప్రయోగ కేంద్రం హిమాలయ రైల్వేవంతెనను రక్షించుటకు ఉద్దేశించబడినదని అమెరికా వారంటున్నారు.

ఈదాడిలో విమాన విధ్వంసక శతఘ్నిని కూడా నాశనం చేసినట్లు అధికార ప్రతినిధి ప్రకటించారు.

.....

## ఘజియాబాద్‌లో సైనిక గృహాలు

### కొత్తకాలనీ నిర్మాణం

న్యూఢిల్లీ, నవంబర్ 7

సైనిక సహకార గృహ నిర్మాణ సంఘం ఘజియాబాదులో రైలు స్టేషన్ ఎదురుగాఉన్న సైనిక వ్యవసాయ క్షేత్రంలో సైనికులకు గృహవసతి కల్పించేందుకు కాలనీ నిర్మించాలని ఉద్దేశిస్తున్నది 200.400.600. 800 చ.గజాల చొప్పునప్లాట్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. చ. గ. దాదాపు ఇరవయి రూపాయలకు దరపలుకుతుందని అనుకొంటున్నారు. సైనికోద్యోగులూ, సైన్యంలో పనిచేసి రిటయిరు అయినవారూ సైన్యం నుంచి విడుదల అయినఉద్యోగులు, సైనికోద్యోగులు మరణించిన పక్షములో వారి భార్యలు ఈస్థలాల నిమిత్తము దరఖాస్తు పెట్టుకొనవచ్చును దరఖాస్తులు ఈనెల 20వ తేదీలోగా సైనిక సహకార గృహనిర్మాణసంఘానికి సంపూర్తిపరచి ఉంటుంది.

## విదేశీ పత్రికావిలేఖరులు పక్షపాతం

### పార్లమెంటు సభ్యులనిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 7

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన తరువాతనే విదేశీ పత్రికా ప్రతినిధులు, విలేఖరులు పక్షపాత బుద్ధితో వ్యవహరించినందుకు పలువురు పార్లమెంటు సభ్యులు తీవ్ర నిరసన తెలియచేశారు. ఈవేళ రక్షణరహితమైన రేడియో సమాచారశాఖ కాబూలుపార్లమెంట్ సభ్యులంతా గోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో విదేశీ పత్రికా విలేఖరుల విషయం ప్రస్తావనకు వచ్చింది. విదేశీ పత్రికా విలేఖరులను అందరినీ అగ్రగామి స్థావరాలకు తీసుకొని వెళ్ళి అన్నీ ప్రత్యక్షంగా చూపించినప్పటికీ, వారికి అన్ని విధాల సౌకర్యాలుకల్పించినప్పటికీ వారుతమపత్రికలకు పంపిన వార్తలలో, సమాచారంలో వాస్తవాన్ని మరుగు పరచడానికి ప్రయత్నించారనీ ఇతరులకు మనపై దురభిప్రాయం కలిగించారనీ, అందువల్ల వీరి పై గట్టిచర్య తీసుకోవాలనీ సభ్యులు కోరారు. ఇటువంటివి మళ్ళా జరగకుండా చూడాలని కూడా పార్లమెంటు సభ్యులు కోరారు.

రేడియో, సమాచారశాఖమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ విషయము సభ్యులకు వివరిస్తూ మనది ప్రజాస్వామ్య దేశం కనుక పత్రికలకు స్వేచ్ఛ ఇవ్వడము జరిగిందనీ, సభ్యులుకోరిన ప్రకారం విదేశీ పత్రికా విలేఖరులపై చర్య తీసుకోడానికి వీలుపడదనీ, వారికి విషయ మునచ్చజెప్పడంమాత్రం జరుగుతుందనీ అన్నారు. భారతదేశములో ఉన్న విదేశీ పత్రికా విలేఖరులలో చాలామంది చాలవరకు వాస్తవ విషయము చిత్రీకరిస్తూ తమ పత్రికలకు సమాచారం పంపారనీ కాని ఆయా పత్రికల సంపాదకులు తమ విధానాలకు అనుగుణముగామార్పులు చేసి వార్తలు వ్యాసాలు ప్రచురించారని కూడా కేంద్రమంత్రిణి తెలియచేశారు.

డిబూగర్హ్, లోహామాలలో క్రొత్తగా రెండు ట్రాన్సిస్టర్లు నెలకొల్ప బడతాయని కేంద్రమంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ఈ సమావేశములో తెలియచేశారు.

.....

## మలేసియా పట్ల పాకిస్తాన్ ప్రవర్తన

### విడూరంగా ఉన్నదని బ్రిటన్‌లోని మలేసియా హైకమిషనర్

లండన్, నవం 7

పాకిస్తాన్ తమతో దౌత్య సంబంధాల తెగదెంపులు చేసుకొనడం దౌత్య చరిత్రలో కానరాని విషయమని ఇండియా-పాకిస్తాన్ వివాదాన్ని భద్రతా మండలి చర్చించినప్పుడు మలేసియా ప్రతినిధి తమకు వ్యతిరేకంగా ప్రవర్తించారని పాకిస్తాన్ ఈవిధంగా వ్యవహరించడం చిత్రితనముగా కాన్పిస్తున్నదని బ్రిటన్‌లోని మలేసియా హైకమిషనర్ టుంకు యాఖూబ్ అన్నాడు అసలు యుద్ధానికి దిగిన భారత దేశంతో దౌత్య సంబంధాల తొలగిస్తూ మరో దేశముపై పాకిస్తాన్ విరుచుకొని పడటం విచిత్రంగా ఉన్నదన్నారు. పాకిస్తాన్ ఇండోనీషియాతో సన్నిహిత సంబంధాన్ని నిర్వహించుకున్నదన్నారు

## గుజరాత్‌లో సాగుకు ఉపయోగపడేబావులకు విద్యుత్ సప్లయి

అహమదాబాద్, నవం 7

సాగుకు ఉపయోగించే బావులకు విద్యుచ్ఛక్తి కివ్వటానికి ప్రాధాన్యం మీయాలని గుజరాత్ ప్రభుత్వం నిశ్చయించింది.

గుజరాత్‌లో మొత్తం నాలుగు లక్షల బావులున్నాయి. కాని వీటిలో 12 వేలకు మాత్రమే విద్యుత్ ఇవ్వబడింది. ---...

## డక్కాలోని పి. టి. ఐ. విలేఖరి స్వదేశాగమనం

కలకత్తా, నవం 7

తూర్పుపాకిస్తాన్‌లోని ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా విలేఖరి ప్రమోద్ రంజన్ రాయ్ అతని సతీమణి కిజోరి ఇరయ్ నేటి ఉదయం రంగూన్ నుండి కలకత్తా వచ్చారు.

భారత దేశంపై పాకిస్తాన్ దురాక్రమణ జరిగిన రోజులలో వీరు కాన్ఫెరెన్స్ కాంపులో నిర్బంధింపబడినవారు వీరిని నవంబర్ 4వ తేదీన విడుదల చేసి 24 గంటలలోగా తూర్పుపాకిస్తాన్‌ను వదలి వెళ్లాలని ఉత్తర్వు చేశారు.

## రొడేషియాలో మెజారిటీ ప్రభుత్వానికి అవకాశం కల్పించాలి

### బ్రిటన్‌కు జనరల్ అసెంబ్లీ సూచన

న్యూయార్క్, నవంబరు 7

రొడేషియాలో మెజారిటీప్రభుత్వం ఏర్పడేందుకు అనుకూలముగా అవసరమైతే బలప్రయోగాన్ని చేయమని ఐక్యరాజ్యసమితి బ్రిటన్‌కు విజ్ఞప్తి చేసింది.

రొడేషియాలో ఉపద్రవకర పరిణామాలు ఏర్పడుతున్నాయని ఆఫ్రో ఆసియా దేశాలు మూడు నెలల పాటు అత్యవసరపరిస్థితిని ప్రకటించినదని కొందరు ప్రతినిధులు తెలిపిన మీదట జనరల్ అసెంబ్లీ ఈ విజ్ఞప్తిని చేసింది. ఈ విజ్ఞప్తి తీర్మానాన్ని నిరి ఆఫ్రికన్ మరియు ఆసియా రాజ్యాలు బలపరిచాయి.

--

## పరిశ్రమల స్థాయిలో వ్యవసాయం కొనసాగాలి

### అధికోత్పత్తికోసం శ్రీ కిర్లోస్కర్ సూచన

హాన్నా, నవం 7

అధికాహారోత్పత్తికోసం కర్మాగారాల భూస్థలాలలో ఇంకా ఇతరభూస్థలాలలో పంటలు పండించాలని ప్రచారము చేసినంత మాత్రాన దేశములో అధికోత్పత్తిజరగదు. ప్రజలను ఒకరకంగా ప్రోత్సహించడానికి యీ నినాదాలు బాగానే వుంటాయి. కాని వాస్తవముగా అత్యధిక ఆహార ధాన్యముల ఉత్పత్తి జరగాలంటే ఆధునిక విధానాలద్వారా దేశంలో పరిశ్రమల పద్ధతిలో వ్యవసాయం సాగాలని నేడు ఇక్కడ విహార్ వ్యాపారస్థుల సమావేశములో ప్రసంగిస్తూ భారత వాణిజ్య పరిశ్రమల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ యస్. యల్. కిర్లోస్కర్ స్పష్టపరిచారు.

ప్రస్తుతం అందుబాటులో వున్న నీటిపారుదల సౌకర్యాలను సక్రమంగా వినియోగించుకొని మనము అంచనా వేసుకొన్న 6 శాతం ఆహార ధాన్యాలలోటును కాకుండా జాగ్రత్తగా పథకాలను అమలుపరిచి ధాన్యాలను సగులుబాటు చేసుకోవాలని శ్రీ కిర్లోస్కర్ విజ్ఞప్తి చేశారు.

## నూజివీడు నుండి రేమళ్లకు క్రొత్త బస్సు సర్వీసు

విజయవాడ, నవం 7

రోడ్ రవాణా సంస్థ వారు నూజివీడునుండి రేమళ్ళకు ఒక క్రొత్త బస్సు సర్వీసును ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ ప్రత్యేక ఉద్యోగి శ్రీ జి. శేషగిరావు ఈసర్వీసుకు రేమళ్ళవద్ద ప్రారంభోత్సవం జరిపారు.

ప్రథమంగా ఒక రూపాయి టికెట్టుకుగాను శ్రీ పి. చిన్నసుబ్బయ్య 116 రూపాయలు ఇవ్వగా ఈ దర్శ్యాన్ని రక్షణనిధికి విరాళముగా శ్రీ జి. శేషగిరావుకు అందజేశారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. అప్పారావు ఈఉత్సవానికి అధ్యక్షత వహించి తన అధ్యక్షోపన్యాసములో మూలమూల ప్రదేశాలకు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు రోడ్ రవాణా సంస్థ వారికి ధన్యవాదాలర్పించారు.

--

## భారత-పాకిస్తాన్ దేశాలకు సహాయం

### కొనసాగింపు సమస్య

ఉన్నత సాయిలో చర్చించబడుతున్నటు డీకన్‌స్కు వివరణ

వాషింగ్‌టన్, నవం 7

భారత-పాకిస్తాన్ దేశాలకు తిరిగి ఆర్థిక సహాయం పంపే విషయమై ఉన్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయిని అమెరికావిదేశాంగమంత్రి డీన్‌రస్కు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు.

అమెరికా అసలు ఎందుకు ఆర్థిక సహాయాన్ని చేస్తున్నది, ఈ సహాయాన్నివ్వటవల్ల కాను అశించిన ఫలితాన్ని అమెరికా పొందగలుగుతున్నదా అన్నదే అసలు సమస్య అని వీరన్నారు.

ఈ ఉపఖండంలో భారత పాకిస్తాన్ దేశాలమధ్య సంఘర్షణ చెలరేగిన తర్వాత, కాల్పుల విరమణ జరిగినా, ఉద్రిక్తత తగ్గలేదని, సమస్యలు పరిష్కరింపబడలేదనీ డీన్‌రస్కు అన్నారు. —×

## రెండవపంటకు నీరు, ఎరువులకై దివిసీమ రైతుల అభ్యర్థన

మచిలీపట్టణం నవంబరు 7

రెండవపంటకు నీటినీ సప్లయిఎరువులూ చేయాలని ప్రభుత్వాన్నికోరుతూ దివిసీమ రైతులు ఒక సమావేశములో తీర్మానాన్ని ఆమోదించారు.

పొగులోఉన్న భూమిలోనే అధిక పంటలను పండించుటకు వీలుగా ప్రభుత్వం నీటినీ ఎరువులనూ సప్లయి చేయాలని వీరు అభ్యర్థించారు.


నేటి నుండి గురువారం వరకు
ప్రతిరోజు ఉ॥ 11-30 కు
ప్రత్యేక ఆటలు:
జీవితం
కా: వైజయంతిమాల, సి ఎస్. ఆర్, గుమ్మడి.
కమల్ - దాదర్ ఘాట్, హైదరాబాద్

16వ సంయుక్త వారం

బి. ఆర్. ఫిలిమ్స్ మహోజ్వల చిత్రం
వక్త్
బసంత్ హైదరాబాద్ ఆటలు: 2-00, 6.00, 9-45.
అజంతా సికింద్రాబాద్
మరియు సాదియా-బారంగాబాద్
లిబర్టీ బాంబేడ్
సింధ్ లాతూర్
-మువీస్ (ఎ టేట్) లిమిటెడ్ రిలీజ్

17వ వారం

దీపక్-హైదరాబాద్
ఆటలు. 2-00, 6-30, 9-00

2వ వారం
"ఎన్నడూ చిత్రీకరించిన గొప్ప రహస్యం"
ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్
(టెక్నికలర్ - ఫాన్‌స్కోపీ)
(O. S. S 117)
(వయోజనులకు మాత్రమే)

కా: పైర్ ఎంజెలి, కెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోసేన్.
నౌరంగ్-హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
-విజయ రిలీజ్

## మెదక్ జిల్లాలో రక్షణనిధి విరాళాలు

మెదక్, నవంబరు 7

గత అక్టోబరునెల 28వ తేదీన మెదక్ జిల్లా ప్రజలు జాతీయ రక్షణనిధికి ఒక లక్షరూపాయలు, నెహ్రూ జ్ఞాపకనిధికి 75,000 రూపాయలు విరాళముగా ఇస్తూ చిన్నతరహా పొదుపుపథకములో 11లక్షల పెట్టుబడిపెట్టారు.

మెదక్ జిల్లా సమైక్యతా సంఘ సమావేశంలో శ్రీయుతులు జిల్లాపరిషత్తు చైర్మన్ పి. జగపతిరావు, సైన్యసేకరణ ఉద్యోగి మీనన్, జిల్లా కలెక్టరు ఖాదర్ అలీఖాన్ ప్రసంగిస్తూ గ్రామీణస్వచ్ఛందసేవాదళము అదనం చెయ్యాలని వక్కాణించారు.

సైన్యంలో జవాన్లసమీకరణకు ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అహోరాత్రోత్పత్తిని పెంచుటకు కూడా తగు కార్యక్రమాన్ని పరిశీలించారు.

## సెంట్రల్ రైల్వే వేలం ప్రకటన

భారతాధ్యక్షుని తరపున, సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ సూచనల ప్రకారం దిగువ స్టేషన్‌లలో క్లెయిము లేని, కొలవకోలాని పార్సిళ్ళు, అదనము సంబంధములేని గుడ్స్‌ను, ప్రచురించిన జాబితా ప్రకారం పేర్లకు ఎదురుగా పేర్కొన్న తేదీ సమయములలో బహిరంగ వేలంద్వారా అమ్మబడును.

1. నిజామాబాద్ స్టేషన్ ఉ: 10 గం.
   24-11-65 బుధవారం.
2. వరంగల్ స్టేషన్ ఉ: 10 గం.
   30-11-65 మంగళవారం.

పై వేలములు ఇండియన్ రైల్వేల చట్టం 55, 56 సెక్షన్ ప్రకారం జరుపబడును. వేలమునకుగల వస్తువుల జాబితా, జరుపు సరైనవని నిరూపించుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. మరియు వేలమునకుగల వస్తువుల నిలిపి వేయుటకు హక్కుగలదు. వేలమునకుగల వస్తువులను, వేలమునకు రెండు రోజుల ముందు, ఉ. 11-0 నుండి 1-0 గం॥ సా. 2-0 నుండి 5-0 గం॥ మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.

కె. మూసా అండ్ సన్స్
కాంట్రాక్టు బోనఫైడ్, ప్రభుత్వ పబ్లిక్ సెంట్రల్ రైల్వే అక్షనీర్స్
దిలావర్ దేవిడి:
హైదరాబాద్ ఆం. ప్ర.
గ్రామ్స్: అక్షనీర్స్
ఫోన్ నెం: 44111.

## కంట్రోలు రద్దుతర్వాత సిమెంటుధర పెంపుదల

### ప్రభుత్వానికి సిమెంటు ఉత్పత్తిదారుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవం 7

సిమెంటు కంట్రోలును రద్దుచేసిన తర్వాత ప్రభుత్వానికి అమ్మేసిమెంటు ధరను టన్నుకు తొమ్మిది రూపాయలు పెంచుమనీ, ప్రజలకమ్మే పరుకుమీద టన్నుకు 29 రూపాయలు పెంచుమనీ అఖిలభారత సిమెంటు ఉత్పత్తిదారుల సంస్థ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

ప్రస్తుతం ఉత్పత్తిఅవుతున్న అన్ని రకాలసిమెంటుకు టన్నుకు 88 రూపాయలు గిట్టుబాటు అయ్యేట్లు చూచుటకు ఈపెంపుదల అవసరమని ఉత్పత్తిదారుల వాదం. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరిస్తే సిమెంటు ధర సంచికి 1.5 రూపాయలు పెరుగుతుంది

ఈ విజ్ఞప్తిని వీరు విజ్ఞాపనపత్ర రూపంలో ప్రభుత్వానికిసమర్పించారు.

ఉత్పత్తిదారుల ప్రతినిధులు పారిశ్రామిక శాఖాధికారులను కలుసుకొని కంట్రోళ్లు తొలగించిన తర్వాత సిమెంటు అమ్మకాలు ఎలా సాగవలసిందీ చర్చిస్తారు. నవంబరు 11వ తేదీన వీరు పరిశ్రమలశాఖ మంత్రిని కలుసుకోవచ్చని అప్పుడు వివరాలు చర్చించి నిర్ణయాలు చేస్తారను కుంటున్నారు.

## ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటనకు యోజన్ స్మిత్ సంసిద్ధత

సాలిస్‌బరీ, నవంబరు 7

రొడీషియాలో అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన 24 గంటల తర్వాత ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించుకొనుటకూ, అధికారాన్ని హస్తగతం చేసుకొనుటకు తెల్లజాతి మంత్రివర్గం ప్రయత్నంచేస్తున్నది.

1961 రాజ్యాంగానుసారం రొడీషియా పౌరులందరూ స్వాతంత్ర్యాన్ని కోరుకున్నారా లేదా అన్న విషయాన్ని తెలిసికొనుటకు రాయల్ కమిషన్‌ను వేస్తామని బిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనను నిరాకరించిన విదేశ ప్రధాని ఇయోన్‌స్మిత్ బిటిష్‌తో రొడీషియా తెగతెంపులు చేసుకొనే స్థితికి తయారైనాడు. అభరుతణంలో బిటిష్ ప్రధాని ఏదైనా చేస్తే తప్ప, లేకపోతే స్మిత్ ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటన చేసే పరిస్థితులున్నాయి.

## నోటీసు

నాల్గొండ జిల్లా యింటు డి.సి.ఎం.ఎస్. నల్గొండ చాని చైర్‌మన్ ద్వారా నల్గొండ పానగల్ లిమిట్స్‌లో గల సర్వే నెం. 1509 భూమిని శ్రీ కె. పెద్ద వెంకటరామారావు అడ్వొకేట్ నుండి కొనుటకు ఒప్పందంచేసుకొని బయానా ఇచ్చినారు. భూమి స్వాధీనం గూడా చేయబడినది. ఈ భూమిపై ఎవరికైనా ఎట్టి హక్కులు లేక ఆక్షేపణలు క్లెయిములు ఏవైనా ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ లగాయతు వారంరోజులలోగా ఈ దిగువవారిని తమ వద్ద గల ఆధారపత్రములతో కలసి సంప్రదించవలెను. ఈ గడువు పూర్తి అయిన తర్వాత కొనుగోలు పూర్తి చేసుకొనబడుతుంది, ఆపైన ఎట్టి ఆక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు
అవంచ వేణుగోపాలరావు
బి. ఎ. ఎల్. ఎల్. బి.
నల్గొండ.

## ప్రకటన

ది కామారెడ్డి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి
Regd. No. T. J. 237
లీవ, సర్వసభ్య మహాసభ

ఇందుమూలమున తెలియ జేయడ మేమనగా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి కామారెడ్డి యొక్క సర్వసభ్య మహాసభ తేది-15-11-65 సోమవారము సాయంత్రం 3 గంటలకు కామారెడ్డి ధర్మశాలావరణలో శ్రీ పి. మదుసూదన్ రెడ్డిగారి అధ్యక్షతన జరుపనిశ్చయించ బడినది.

కావున కాము సభాలములో సభకు విచ్చేసి సభను జయప్రదము గావించ గోరుచున్నాము.

నోటు - ప్రతిసభ్యుడు తనకు ముట్టిన ప్రకటనపత్రము తీసుకరావలెను. ఇట్టి పత్రము ఉన్నవారికే మహాసభలో ప్రవేశ అనుమతి లభించును.

కామారెడ్డి
ఇట్లు
కార్యదర్శి
యం. ఏ. ఖాలిక్

## హైద్రాబాద్ ప్రాంతీయ పరిశోధనాలయం క్రొత్త ప్రాజెక్టులు

### రక్షణావసరాలకు-విదేశమారకద్రవ్య పొదుపునకు ఉపయుక్తమైనవి

హైదరాబాదు, నవంబరు 7

హైదరాబాదు ప్రాంతీయ పరిశోధనాలయమువారు దేశరక్షణకు ముఖ్యమగు అత్యవసర వస్తువుల నిమిత్తము 14 ప్రాజెక్టులపై కృషిచేయుచున్నారని వీటిలో కొన్ని రక్షణలో కీలకావసరాలకు పనికివచ్చువదార్థాలని పరిశోధనాలయ డైరెక్టరు డాక్టరు జి.యస్. సిద్ధు పత్రికావిలేఖరులకు వెల్లడిచేశారు ప్రస్తుతము మనదేశము విదేశ మారకద్రవ్యకొరతను తీవ్రంగాఎదుర్కొంటున్నది. కాన మన దేశానికి విదేశాల నుండి దిగుమతియగు వస్తువులకు సరిపోవు వస్తువులను తయారుచేయుటలో నిమగ్నమై దిగుమతిచేయు వస్తువులను తగ్గించుటకు ఎగుమతిఅగు వస్తువుల సెక్కువ తయారుచేయుటకు పరిశోధనాలయంలో తీవ్రకృషి జరుగుతున్నదని అయన అన్నారు. అట్టి వస్తువులను తయారుచేయుటకు 45 ప్రాజెక్టులు పరిశోధనాలయంలో తయారుచేయబడ్డాయని కూడా అయన అన్నారు. ఇట్టి ప్రాజెక్టులు ఇప్పటికే కొన్ని తయారై పయివేటురంగంలో అవి ఉత్పత్తి మొదలు పెట్టాయని ఉదాహరణకు హైదరాబాదు హైడ్రోజినేటెడ్ కాస్టర్ ఆయిల్, అన్ హైడ్రస్ కాల్సియంక్లోరైట్ వాటిలో కొన్ని అయన విశదీకరించారు.

ఇంతవరకూ వీరు వారికృషి ఫలితంగా 60 లక్షల రూపాయల విదేశమారకద్రవ్యాన్ని పొదుపు చేయగలిగారని వీరు అభివృద్ధిచేయు వాణిజ్యవిధానాల రీత్యా వీరు రాబోవుకాలంలో సులభముగా సంవత్సరానికి 4 కోట్ల విలువగల విదేశమారకద్రవ్యాన్ని పొదుపు చేయగలరని అయన అన్నారు.

ఈ పరిశోధనాలయ నిర్మాణ 16వ వార్షిక దినోత్సవ సందర్భాన పరిశోధనాలయ డైరెక్టరు డాక్టరు యస్. సిద్ధు పై విషయాలను వెల్లడిచేశారు.

ఈ పరిశోధనాలయం వివిధ పరిశ్రమల సంస్థలతో కలిసిమెలిసి పనిచేయు విధానాన్ని ఏర్పాటు చేయనున్నదని అయన ప్రకటించారు.

ఈ విధానాన్ని విశదీకరిస్తూ అయా పరిశ్రమంతో సంప్రదించి దేశములో ఏ వస్తువు లేక వస్తువులకు ఎక్కువ అవసరమున్నదన్న విషయాన్ని కనుగొని అందుకు సంబంధించిన పరిశ్రమ ఆర్థిక సహాయముతో ఒక పైలట్ ప్లాంటును ఏర్పాటు చేయాలని వారి ఉద్దేశమని కూడా అయన అన్నారు.

ఈ పథకానికి పారంభంగా బొంబాయిఫరంతో వీరు ఒక ఒప్పందం చేసికొన్నట్లుగా అయన తెలిపారు,

ఈపథకంద్వారా పయివేటురంగంలోని అనేక పరిశ్రమలవారు వీరితో సంప్రదింపులు జరుపుకున్నారని ఇంతేకాక విదేశాలనుండి కూడా కొందరు వీరితో సంప్రదిస్తున్నారని ఉదాహరణకు యుగోస్లావియా దేశమువారు రసాయనిక తయారీదూదిని ఉత్పత్తి చేయుటకు ఒక ప్లాంటు ఏర్పాటుచేయుమని వీరిని కోరినట్లుగా అయన తెలిపారు.

యుగోస్లావియా వారు ఇండియాలోనే ఒక ప్లాంటును నిర్మాణము చేసి తయారుచేసిన దూదిని మాత్రము వారికి ఎగుమతి చేయుమని కోరారని కూడా అయన అన్నారు.

ఈ పరిశోధనాలయము కొంత ఉపయోగకరమగు పరిశోధనలు జరిపి కొన్నివిజయాలను సాధించడమే కాక, కొంత విదేశమారకద్రవ్యాన్నికూడా పొదుపుచేయ గలిగిందని అయన సగర్వముగా పలికారు. కాని ప్రతిసంవత్సరమూ విజ్ఞాన శాస్త్ర పరిశ్రమల పరిశోధనాలయ మండలికి కేంద్ర ప్రభుత్వము కేటాయించు నిధులు చాల నిరుత్సాహకరముగా ఉన్నాయని విచారమును వ్యక్తపరిచారు. ఈ సంవత్సరానికి 15 లక్షలరూపాయలు పరిశోధన కార్యక్రమానికి కేటాయించబడింధని, ప్రస్తుతము పరిశోధనలకుండే ఒత్తిడికి ఇది ఏమాత్రం చాలదని ఆ కేటాయించిన మొత్తాన్ని తగ్గించి 18 లక్షలే మంజూరుచేశారని రాబోవు సంవత్సరానికి దీని నింకా తగ్గించి 11 లక్షలే కేటాయించారని అయన చాల నిరుత్సాహమును వెల్లడిచేశారు

తన పరిశోధనాలయాన్ని గురించి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరాంతంవరకు ఖర్చుకు తనవద్ద 10లక్షల రూపాయలు మాత్రమున్నాయని ఇవి విజ్ఞానశాస్త్రజ్ఞుల వేతనాలకే చాలదని అయన విచారాన్ని వెళ్ళబోశారు.

కోల్ సైట్ అను పొగరానిబొగ్గును తయారుచేయు పథకాన్ని విరగదేసి కాలరీస్‌వారు ఆమోదించారని, దీనికి ఒకనివేదికను వీరిని తయారుచేయుమని కోరినట్లు కూడా అయన వెల్లడి చేశారు.

పరిశ్రమల ఉపయోగార్థము బొగ్గును గ్యాస్‌గా మార్చు ప్రాజెక్టు పథకానికి వీరు తయారు చేశారని దీనిని మౌలాలివద్ద నిర్మింప బడబోవు పరిశ్రమలకు ఉపయోగింతురని అయన అన్నారు.

## 11 రాష్ట్రాలలో ఉన్నత సెకండరీ పాఠశాలలు

న్యూఢిల్లీ, నవం 7

దేశంలో 11 రాష్ట్రాలలో -ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, జమ్మూ, కాశ్మీరు. మధ్యప్రదేశ్, మైసూర్, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ఉన్న సెకండరీ పాఠశాలలు నిర్వహింపబడుతున్నాయనీ, ఆర్థిక సంబంధమైన, పరిపాలనా సంబంధమైన అనేక కారణాలమూలముగా ఈ పద్ధతిని ఇతర రాష్ట్రాలలో ప్రవేశపెట్టడం జరగలేదేనీ న్న రాజ్యసభలో కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్ సి. చాగ్లా శ్రీ దతారామ్ జైపూరియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలియ జేశారు.

## ఖమ్మంజిల్లాలో రివెన్యూ మంత్రి పర్యటన

### ఎచ్చట చూచినా ఎండిన చెరువులూ, ఎండిపోతున్న పైర్లు కనుపించిన వైనం

ఖమ్మం, నవంబరు 7

ప్రస్తుతపు పైర్ల దీనస్థితిని చూచి, అలజడి పడవద్దని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

వర్షాలు లేకపోవుటచేత రాష్ట్రములోని కొన్ని జిల్లాలలో పంటలు దెబ్బతిన్నాయనీ. అందుచేత ఈ సంవత్సరం తీవ్రమైన ఆహారకొరతను ఎదుర్కొనవలసి రావచ్చునని మంత్రి హెచ్చరించారు.

కల్లూరులో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ రెవెన్యూ మంత్రి కరువు బాధలనుభవిస్తున్న ఖమ్మం జిల్లా ప్రజలకు వలసిన సహాయ కార్యక్రమాల నిర్వహణకుగాను రాష్ట్ర ప్రభుత్వం లక్షరూపాయలు మంజూరు చేసినదని వెల్లడించారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, ఖమ్మంజిల్లాలో సంచారం చేసి ఎండిపోతున్న పైర్లనూ, ఎండిపోయిన చెరువులనూ చూచారు. ఈ సందర్భంలో రైతులనేకులు మంత్రిని కలుసుకుని విజ్ఞాపనపత్రాలను అందచేశారు.


4వ సంయుక్త వారం
అభినందనీయమైన విలువలు గలిగిన ఈ ఉజ్జ్వల చిత్రం
మీ కుటుంబానికే రసవత్తర చిత్రం
ప్రసాద్ ప్రొడక్షన్స్:
* ఇల్లాలు *
(కలర్ బ్లాక్ & వైట్)
దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు
సంగీతం: కె. వి. మహాదేవన్
పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్
కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ
తారా: ప్రభావ భూమిక పోషించిన మాతన నటుడు కె. వి. వాగేశ్వరరావు, అపూర్వ సంశ్లిష్ట పాత్రను నటించిన నర్తనశాల గీతాంజలి, ప్రభాకర రెడ్డి, చలం, రామకృష్ణ, చదలవాడ, అల్లురామలింగయ్య, వాసంతి, నిర్మల మున్నగువారు.
కమల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
2వ వారం శ్రీ నివాస్ — వరంగల్
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్



నేడే చూడండి! తరించండి!
భక్తిపారవశ్యంలో బహుకష్టాలను తృణప్రాయంగా భరించిన భారతనారి పరమపవిత్రమైన జీవితాన్ని చిత్రీకరించే మేటి చిత్రం
అంజలీదేవి సమర్పించు
సతీ సక్కుబాయి
తారా: అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి రేలంగి, గిరిజ.
దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: ఆదినారాయణరావు
సాగర్ హైదరాబాద్ నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
అంజలి సికింద్రాబాద్ నేడు 3 ఆటలు: 2-15, 6-00, 9-30
మరియు
లక్ష్మి-వరంగల్
—వాడి రిలీజ్



నేటి నుండి ... వరకు
మ॥ 12-00 గం॥ ప్రత్యేక ఆట
మంచి రోజులు వస్తాయి
తారా: జగ్గయ్య, జమున, రాజనాల, రమణారెడ్డి, రాజశ్రీ, వాణిశ్రీ
ఆషా టాకీస్
కాలిబండ, హైదరాబాద్
తగ్గింపు రేట్లపై
నేటి రాత్రి
ఈ సంవత్సరపు అత్యుత్తమ హాస్యరస చిత్రం
ఎస్. బి. ప్రొడక్షన్స్:
శ్రీమాన్ ఘంటూష్

తారా: కిషోర్‌కుమార్, కుమ్ కుమ్, అనూప్‌కుమార్, శివన్ కళ, మోహన్ ఫోటి, ఆశాలత, బేబి యాస్మిన్, హరిణ్, ఛటోపాధ్యాయ.
దర్శకత్వం: శాంతిలాల్ సోని.
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్.
ప్యాలెస్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
-ఉషా ఫిల్మ్స్ రిలీజ్
నేడే చూడండి

అశోక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30
మరియు
మోహన్ - నిజామాబాద్
-ఉషా ఫిల్మ్స్ రిలీజ్


## చౌకగాలభించే భారతీయ శ్రమశక్తి,జర్మనీ పెట్టుబడి

### పరస్పరాధార భూతములని ప్రజాశాంతి సంఘ సభ్యుని వివరణ

బొంబాయి, నవం 7

శ్రమశక్తి అధికంగావినియోగించవలసిన ఉత్పత్తులను భారత దేశములో తయారుచేసి, సాంకేతిక నైపుణ్యం కావలసిన ఉత్పత్తులకు జర్మనీలో చేసే పద్ధతిమీద, భారత-పశ్చిమజర్మనీ పారిశ్రామిక వేత్తలు పరస్పర సహకారంతో పరిశ్రమలను మనదేశములో నెలకొల్పాలని, ప్రజాశాంతిసంఘంలో, పరిశ్రమల శాఖమంత్రి హస్తున్న సభ్యులు శ్రీ యమ్ జి, కావే విజ్ఞప్తి చేశారు.

ఇండో-జర్మన్ వాణిజ్య సంస్థ వార్షిక సమావేశములో ప్రసంగిస్తూ, శ్రీ కావే భారత ఆర్థిక వ్యవస్థా, పశ్చిమజరనీ ఆర్థిక వ్యవస్థా పరస్పర ఆధారభూతములన్నారు. జర్మనీకి ఆర్థిక స్థోమత ఉన్నది; సాంకేతిక పరిజ్ఞానము ఉన్నది. భారతదేశంలో శ్రమశక్తి చౌకగా లభిస్తుంది. ఈదృష్టితో చూచినప్పుడు, రెండుదేశాలఆర్థికవ్యవస్థలూ పరస్పర ఆధార భూతములని తాము అభిప్రాయ పడుతున్నట్లు శ్రీ కావే వివరించారు.

స్వయంశక్తి మీద ఆధారపడాలని అంటున్నామంటే, ఇతర దేశాలలో జరుగుతున్న అభివృద్ధికి, విజ్ఞానానికి దూరంగా ఉండటం కాదని శ్రీ కావే అన్నారు.

పశ్చిమ జర్మనీ నుండి దిగుమతులు అధికముగానూ అదేకాలికి మన దిగుమతులు తక్కువగానూ జరుగుతున్నాయని అంటూ, ఈలోటును భర్తీచేయుటకు మనం ఎగుమతులను ప్రోత్సహించాలని కూడా శ్రీ కావే విజ్ఞప్తి చేశారు.

భారతదేశానికి లభించే విదేశీ ఆర్థిక సహాయం కొంత అనిశ్చిత పరిస్థితులకు లోనయినా తమదేశము నుండి వచ్చే సహాయానికి ఎట్టి అంతరాయమూ ఉండదని వాణిజ్యసంస్థ అధ్యక్షులు గ్రహెక్ హోర్సు అన్నారు. ఎయిడ్-ఇండియా క్లబ్‌కు అధిక విరాళమిచ్చిన దేశాలలో తమదేశం రెండవదని వీరు పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లోని కలప సంపద

### మార్కెటింగ్ అవకాశాలపై పరిశీలనకు సమావేశం

హైదరాబాద్, నవం 7

చేతుకలపకాక ఇతర రకంకలప మరియుఆటవీ ఉత్పత్తులకుగలమార్కెట్ అవకాశాలను ఆంధ్రప్రదేశ్ మధ్యాను మైసూరు మహారాష్ట్రకేరళ ఆటవీ వినియోగ అధికారులు త్వరలో దీంపు చేయగలరు.

ఈ అధికారుల సమావేశం రామగుండంలో నవంబర్ 28 నుండి 25 వరకు జరుగుతుంది. బెంగళూరులోని ఆటవీపరిశోధనా ప్రయోగశాల అధిపతి డా. వి. యస్. రావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో పనికిరాని కలప వృథాగా పెద్ద మొత్తంలో పడి ఉన్నది. ఇట్టి కలపను కేరళ మైసూరులలోప్లైయింగ్ పార్టు బోర్డులతయారు చేయడానికి వాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఇట్టివనికిరాని కలపతో పార్టుబోర్డు మరియు పోత పెక్కులతయారీ అవకాశాలు పరిశీలింపబడుతాయి ఈ సమావేశంలో.

## దక్షిణాఫ్రికా దంపతులకు బొంబాయిలో జన్మించిన కుమారుడు

### స్వదేశం చేరుటకు ౨౨ నెలల తర్వాత ప్రభుత్వఅనుమతి

జొహానస్‌బెర్గు నవంబరు 7

జొహానస్‌బెర్గు పొరడయిన భారతజాతీయుడు, కుమారుడు జన్మించిన 22 నెలలకు చూచుకొనే అవకాశము లభించింది. పిల్లవానిపేరు రాకేష్; బొంబాయిలో పుట్టాడు.

దక్షిణాఫ్రికాలో జన్మించలేదు గనుక, రాకేష్ ఈ దేశపు పౌరుడు కాదని, అందుచేత దేశంలో ప్రవేశించనీయమని దక్షిణాఫ్రికా ప్రభుత్వము అత్యంతరంపెట్టింది.

చివరకు కన్నతల్లి కుమారుని బొంబాయిలో వదలి జొహానస్‌బెర్గు వెళ్ళింది. తండ్రి కాంతిలాల్ ఎంతో ప్రయత్నించి కుమారుని తెచ్చుకొనుటకు అనుమతిపొందాడు.

రాకేష్ 15రోజులక్రితం విమానములో జొహానస్‌బెర్గుచేరి తల్లిదండ్రులను కలుసుకొన్నాడు.

## 11 రాష్ట్రాలలో ఉన్నత సెకండరీ పాఠశాలలు

న్యూఢిల్లీ, నవం 7

దేశంలో 11 రాష్ట్రాలలో -ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, జమ్మూ, కాశ్మీరు. మధ్యప్రదేశ్, మైసూర్, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ఉన్న సెకండరీ పాఠశాలలు నిర్వహింపబడుతున్నాయనీ, ఆర్థిక సంబంధమైన, పరిపాలనా సంబంధమైన అనేక కారణాలమూలముగా ఈ పద్ధతిని ఇతర రాష్ట్రాలలో ప్రవేశపెట్టడం జరగలేదేనీ న్న రాజ్యసభలో కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్ సి. చాగ్లా శ్రీ దతారామ్ జైపూరియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలియ జేశారు.


ప్రముఖులు ప్రజలు ఏకగ్రీవంగా పొగడుచున్నారు
హైదరాబాద్‌నగరంలో అత్యధునాతనమైన బహుళార్థసాధకమైన ప్రదర్శనం ఇది ఒక్కటే
గ్రేట్ ఓరియంటల్ సర్కస్
గోషామహల్ - హైదరాబాద్
నేడు 2 ఆటలు: 6-15, 9-30





ప్రముఖ మల్లయుద్ధ నిపుణుడు చలనచిత్ర నటుడు రుస్తుమేహింద్ దారాసింగ్, ముఖ్య అతిథిగా, ప్రఖ్యాత సినిమా నటులైన మదన్ పూరీ జయవంత్, అజాద్ తదితరులతో సహా నేటిరాత్రి 9-30 ప్రదర్శనకు వస్తున్నారు.
మామూలు ప్రదర్శనలతో ప్రవేశపెట్టబడుచున్న ప్రత్యేకాంశములు:
* గుజ్జంపైన కుమారి సునీతి నృత్యములు.
* లూస్ వైర్ పై పేమలత ప్రదర్శనలు.
* ఓపెన్ పరీనాలో సింహములు.
* కాలిపైన బోల్ బ్యాలెన్సు.
(A. A.) ఫోన్: 46005.


Edited printed and published by N. Narotham Reddy M. A.
for the Golkonda Publications Ltd Golkonda printing Press. Hyderabad A.P.